నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
గురువారం | 03 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

జీపీ,ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు పెంచాలి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

ఆశా, జీపీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం నారాయణఖేడ్ సీఐటీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ ప్రధాన కార్యదర్శి జి.సాయిలు హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కార్మికులు, ఆశ వర్కర్లు సమ్మె చేస్తుంటే సమ్మె వద్దకు వచ్చి అవకాశం మిస్తే రూ.18వేల జీతం పెంచుతామని హామీ ఇచ్చారని, దీంతో కార్మికులు ఆశ వర్కర్లు నమ్మి ఓట్లు వేసిన తర్వాత అధికారంలోకి రాగానే వారికి మోసం చేసిందన్నారు. తమ సమస్యలపై ఉద్యమాలు చేస్తుంటే గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా నిరంకుశ వైఖరితో ముందస్తుగా అరెస్టు చేయడం జరుగిందన్నారు. ఇదేనా ప్రజాపాలన అంటే ఈ ప్రభుత్వం కూడా ఈ పరిపాలన మార్చుకోవాలని గ్రామపంచాయతీ కార్మికులకు, ఆశవర్కర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేనియెడల రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి రమేష్ నాయకులు సతీష్, ఎల్లయ్య, బాలప్ప, జనాభాయ్, కృష్ణవేణి, పుణ్యమ్మ విజయలక్ష్మి, జ్యోతి ు పాల్గొన్నారు.

మొక్కలను జాగ్రత్తగా పెంచాలి!

- డీఎల్పీఓ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కన్నారం గ్రామాన్ని డీఎల్పీఓ వెంకటేశ్వర్లు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. అలాగే డంపింగ్ షెడ్, పార్క్, నర్సరీలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూజజ ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో మొక్కలకు నీరందించాలన్నారు. నాటిన ఒక్క మొక్క కూడా ఎండిపోకూడదని తెలియజేశారు. గ్రామంలో మంచినీటి సమస్యలు లేకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవీందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యాసంగీ ధాన్యం సేకరణకు సిద్ధం

- ఉమ్మడి మెదక్ జిల్లాలో 1115 కొనుగోలు కేంద్రాలు
- సన్న ధాన్యం సేకరణకు గ్రేడింగ్ విధానం
- కొనుగోలు కేంద్రాల్లోనే ట్రక్‌షీట్, ట్యాబ్ ఎంట్రీ
- రెండో వారంలో నూర్పిల్లు షురూ
- ధాన్యం సేకరణపై కలెక్టర్ల సమీక్ష, యాక్షన్‌ప్లాన్





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

2024-25 యాసంగి సీజన్ వరి పంటలు చేతికి రానున్నాయి. ఇప్పటికే వరి చేళ్లు ఎర్రబడుతున్నాయి. యాసంగి సీజన్‌లో తక్కువ కాల రకం విత్తనాలనే సాగు చేసినందున ఈ నెలాఖరులోగా వరి నూర్పిల్లు ప్రారంభం కానున్నాయి. ముందస్తుగా నాట్లు వేసిన ప్రాంతాల్లో రెండో వారంలోనే వరి కోతలు షూరు కావచ్చంటున్నారు. వరి కోతలు ఊపందుకోకముందే మూడు జిల్లాల అధికారులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గోనే సంచులు, తార్పాలిన్లు, పాడీక్లినర్లు, మంచినీళ్లు, తూకం యంత్రాలను సమకూర్చే పనుల్లో ఉన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు(పీఏసీఎస్), ఐకేపీ, డీసీఎంఎస్‌ల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

1115 కొనుగోలు కేంద్రాలు

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా యాసంగీ సీజన్ ధాన్యం కొనుగోళ్ల కోసం 1115 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. సిద్దిపేట జిల్లాలో 419 కొనుగోలు కేంద్రాలు, మెదక్ జిల్లాలో 480 కేంద్రాలు, సంగారెడ్డి జిల్లాలో 216 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఆయా జిల్లాల పౌర సరఫరాల శాఖ సమన్వయంతో ఇతర శాఖల అధికరులు ధాన్యం సేకరణ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 332006 ఎకరాల్లో వరి సాగవ్వగా యాసంగీ సీజన్‌లో మాత్రం 348009 ఎకరాల్లో వరి సాగైంది. ఖరీఫ్ కంటే యాసంగీలోనే వరి అధికంగా సాగు చేశారు. మెదక్ జిల్లాలో ఖరీఫ్‌లో 300967 ఎకరాల్లో వరి వేయగా ఈ యాసంగీ సీజన్‌లో 242295 ఎకరాల్లోనే వరి సాగైంది. నీటి లభ్యత లేనందున వరి సాగు గణనీయంగా తగ్గింది. సంగారెడ్డి జిల్లాలో ఖరీఫ్‌లో 104000 ఎకరాల్లో వరి వేయగా యాసంగీ సీజన్‌లో మాత్రం 110300 ఎకరాల్లో వరి వేశారు. ఆయా జిల్లాల్లో వచ్చే ధాన్యం దిగబడుల్లో రైతులు తమ అవసరా లు, విత్తనాల నిమిత్తం ఉంచుకుంటారు. మిగతా ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తారు.అట్టి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

యాసంగీ సీజన్ ధాన్యం సేకరణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల కోసం కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు సదుపాయాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దొడ్డు, సన్న రకం వరిని సాగు చేసినందున ధాన్యం సేకరణ కోసం వేర్వేరుగా కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సన్న రకం బియ్యం అవసరముండడం, అదనంగా రూ.500 బోనస్ ఇస్తున్నందున సన్న రకం ధాన్యాన్ని గ్రేడింగ్ పద్ధతిలో కొనుగోలు చేయాలని చూస్తున్నారు. మిల్లర్ల అవినీతిని అరికట్టేందుకు ఈ సారి కొనుగోలు కేంద్రాల్లోనే ట్రక్‌షీట్, ట్యాబ్ ఎంట్రీ చేయాలని ఆదేశించారు. మూడు జిల్లాల్లోనూ కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు ఇప్పటికే ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించి తగిన ఏర్పాట్లు, జాగ్రతలపై అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.

సన్నల కొనుగోళ్లకు గ్రేడింగ్ విధానం

సన్న రకం వరి ధాన్యం సేకరణకు ప్రత్యేకంగా గుర్తించేందుకు గ్రేడింగ్ విధానం అమలు చేయనున్నారు. రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కూడా సన్న బియ్యం ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో సన్న రకం ధాన్యం సేకరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. అయితే ఆ మేరకు ఉమ్మడి మెదక్ జిల్లాలో సన్న రకం వరి పంట సాగు ఆశించిన మేరకు కాలేదు. మొత్తం సాగు విస్తీర్ణంలో 20 శాతం కూడా సన్నలు సాగవ్వలేదు. సంగారెడ్డి జిల్లాలో 1.10 లక్షల ఎకరాల్లో వరి సాగవ్వగా సన్న రకం వరి మాత్రం కేవలం 3099 ఎకరాల్లో వేశారు. అయినా కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గ్రేడింగ్ చేయనున్నారు. వడ్లను హస్క్ రిమూవర్‌తో పొట్టు తొలగించి గ్రేయిన్ కాలిఫర్‌తో గింజనం కొలుస్తారు. గింజ పొడవు 6 మిల్లీ మీటర్ల కన్న తక్కువ, వెడల్పు 2 మిల్లీ మీటర్ల కన్న తక్కువ ఉండాలి. ఈ గ్రేడింగ్‌ను వ్యవసాయాధికారులు చేస్తారు. అలా నిర్ధారించిన సన్న రకం ధాన్యానికి మాత్రమే క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ట్రక్‌షీట్, ట్యాబ్ ఎంట్రీ

ఈ సారి ధాన్యం కొనుగోలు విధానంలో మార్పులు చేశారు. గతం మాదిరి కాకుండా యాసంగీ సీజన్ నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ట్రక్‌షీట్, ట్యాబ్ ఎంట్రీ జరిగేలా మార్పులు చేశారు. ఇప్పటికే ఆ మేరకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు అందాయి. మిల్లర్లు ధాన్యం లోడ్‌ను దిగుమతి చేసుకునే సమయంలో తాలు, మట్టి, నాణ్యలోపం ఉందని చెప్పి నిరాకరిస్తున్నారు. ఆ నెపంతో ఇతరుల ధాన్యాన్ని దించుకుని వ్యాపారం చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారు. అలా జరగకుండా ఎంత మంది రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మారో లెక్కించనున్నారు. ధాన్యం బస్తాకు 41 కిలోల వరకు తూకం వేస్తారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే రైతుకు టోకెన్ నెంబర్ ఇస్తారు. కాంటా వేయగానే ప్రతి 41 కిలోల చొప్పున తూకం వేసిన ప్రతి బస్తాపై రైతుకిచ్చిన టోకెన్ నెంబర్ , బై నెంబర్ కూడా వేస్తారు. అలా ఎంత మంది రైతులు ధాన్యం అమ్ముకున్నారో అనే వివరాల్ని బట్టి మిల్లర్ల అవినీతి తేలనుంది.

ఘనంగా ఈద్ మిలాప్



నవతెలంగాణ-మునిపల్లి

రంజాన్ పండగ తర్వాత నిర్వహించే ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని మండలంలోని కంకోల్ గ్రామ సమీపంలో గల అభిషేక్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరై మాట్లాడారు. హిందూ, ముస్లింలు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి పండుగల్లో పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇలాగే మునుముందు హిందూ, ముస్లిం, క్రిస్టియానిటీ అనే తేడా లేకుండా అందరూ అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అంతకు ముందు ముస్లిం, మైనార్టీలకు మంత్రి ఈద్ మిలాప్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గొల్ల అంజయ్య, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మెన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సతీష్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ అసద్ పటేల్, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బుర్కల పాండు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు, నియోజకవర్గంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ముస్లిం, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో మీ ఇద్దరు కలిసి ఉండండి

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ- గజ్వేల్

'గజ్వేల్‌లో ఎవరు కలిసి ఉన్న లేకున్నా.. మీరిద్దరైతే కలిసి ఉండాలి తమ్మి' అంటూ గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్, పీసీసీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ నాయిని యాద గిరి పట్ల మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు ఆసక్తి వాక్యాలు చేశారు. బుధవారం మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్ తల్లి కస్తూరిబా య్ వర్ధంతి సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరువురిని ఆలింగనం చేసుకొని పలు సూచనలు చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌తో పాటు నియోజకవర్గ రాజకీయాలు ఆ ఇద్దరిపై ఆధారపడి ఉన్నాయని.. ఇది గమనించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అండగా నిలవాలని వారికి సూచించారు. వేరువేరుగా నడవొద్దని.. ఒకదారితో వెళ్లాలన్నారు. ఆ తర్వాత కావాల్సిన పదవులు తాను చూసుకుంటానని భరోసా ఇచ్చారు. దాంతో అక్కడున్న మైనంపల్లి క్యాడర్‌లో చిరునవ్వు లు చిగురించాయి. నియోజకవర్గంలో బలమైన బీసీ నేతలుగా కొన్ని దశాబ్దాలుగా ఈ ఇద్దరికీ గుర్తింపు ఉందనిఈ సందర్భంగా గుర్తు చేశారు.

నీటి సమస్యపై గ్రామ కార్యదర్శి వినతి పత్రం




నవతెలంగాణ-మెదక్‌డెస్క్

గ్రామంలో నీటి సమస్య రాకుండా ముందస్తుగా రిపేర్లో ఉన్న బోర్లను రిపేరు చేసి వాడువంలోకి తేవాలని మండల అధికారలకు సదాశివపేట మండల పరిధిలోని వెంకటపూర్ గ్రామ ప్రజలు వినతి పత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో మిషన్ భగీరథ నీరు రానప్పుడు మేము తీవ్రంగా నీటి సమస్య ఎదుర్కొంటున్నామన్నారు. ఈ దీనివల్ల వేసవికాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవచ్చని ముందస్తుగా ఇస్తరాకుల రామయ్య ఇంటిదగ్గర, మన్నే పోచయ్య ఇంటిదగ్గర ఉన్న బోర్లతో వెంకటాపూర్ గ్రామంలోని 40 వేల లీటర్ల ట్యాంక్, 90 వేల లీటర్ల ట్యాంకు, 60 వేల లీటర్ల ట్యాంకులను బోర్లు నీటితో నింపవచ్చని తెలిపారు. కావున ఆ బోర్లను తక్షణమే రిపేర్లు చేయించి వాడకంలోకి తేసుకొచ్చి, దీనిపై సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు.

పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవలోనే..

- మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్



నవతెలంగాణ- రాయపోల్

పదవి ఉన్నా పదవి లేకున్నా జీవితాంతం నిరుపేద ప్రజలకు ప్రజాసేవ చేస్తానని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. రాయపోల్ మండల కేంద్రం, తిమ్మక్‌పల్లి గ్రామంలో బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న వయసులోని షాదుల్లా మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉండి వారి పిల్లలను మైనార్టీ హాస్టల్లో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పిస్తామన్నారు. ఆవేశంతో యువకులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని.. కుటుంబాలు అనాథలుగా మిగులుతాయని విచారం వ్యక్తం చేశారు. అలాగే తిమ్మక్ పల్లి గ్రామంలో అబ్దుల్లా గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమన్నారు. తనకు పదవి ఉన్నా లేకున్నా దుబ్బాక ప్రజలతో 30 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. తన ప్రాణం ఉన్నంతవరకు దుబ్బాక నియోజకవర్గ ప్రజలను ఎప్పుడు మరిచిపోనని గుర్తుచేశారు. గ్రామాల్లో యువకులు తాగుడు, బెట్టింగులు అలవాటు పడడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు.. మాజీ కోఆప్షన్ సభ్యులు పర్వేజ్,బీఆర్ఎస్వి రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఇప్పటి దయాకర్, చింతకింది మంజూరు, పరశురాములు యూసుఫ్, ఇషాక్, రాజు, షాదుల్, స్వామి, ధన్యకర్, మల్లేష్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో అక్రమంగా నిర్మించిన కమర్షియల్ షెటర్లని, ఇంటి నిర్మాణా లను స్థానికుల ఫిర్యాదు మేరకు కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టిన, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ యంత్రాంగం, స్థానికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- హైదరాబాద్ యూనివర్సిటీ భూములను రక్షించాలి
- టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పాటిల్



నవతెలంగాణ-జోగిపేట

హైదరాబాద్ యూనివర్సిటీ భూములను రక్షించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పాటిల్ అన్నారు. బుధవారం ఆయన జోగిపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూముల వేలాన్ని అడ్డుకున్న వారే ఇప్పుడు వేలాన్ని వేయడం సమంజసం కాదన్నారు. ప్రజల పక్షాన ఉండాల్సింది పోయి ప్రజా వ్యతిరేక విధానాలు చేపట్టడం పద్ధతి కాదన్నారు. వేలాన్ని అడ్డుకుంటున్న హైదరాబాద్ యూనివర్సిటీ విద్యార్థులను అరెస్టు చేయడం పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చంద్ర ప్రకాష్, జిల్లా అకాడమిక్ సెల్ కన్వీనర్ సాయిలు చారి, జిల్లా కౌన్సిలర్ లు దేవి సింగ్, మనోహర్ తదితరులు ఉన్నారు.

పర్యావరణ సమతుల్యతపై రెండ్రోజుల జాతీయ సెమినార్

నవతెలంగాణ-సిద్దిపేట : ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం)లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ రీసెర్చ్ సహకారంతో రాజనీతి శాస్త్ర విభాగం, ఐక్యూఏసీ, జువాలజీ విభాగం ఆధ్వర్యంలో 'వికసిత్ భారత్ 2047 లక్ష్యాలు.. పర్యావరణ సమగ్ర అభివృద్ధి' అనే అంశంపై రెండ్రోజులపాటు సెమినార్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సునీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మూడు, నాలుగు తేదీల్లో సెమినార్ ఉంటుం దన్నారు. ఈ సెమినార్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి, సామాజిక శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనున్నారని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్లు యన్.హరిబాబు, డా.అయోధ్య రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సి.హెచ్ మధుసూదన్ పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల వేలంపాట ఆపాలి

- విద్యార్థులు, సీపీఐ (ఎం) నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి
- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

హైదరాబాద్ గచ్చిబౌలి పరిధిలోని సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాటను నిలిపివేయాలని.. భూములను యూనివర్సిటీ పేర రిజిస్ట్రేషన్ చేయాలని సీపీఐ (ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. విద్యార్థులపై, సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయా లన్నారు. ఈ మేరకు బుధవారం గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి 1971లో 2700 ఎకరాల భూములు కేటాయించగా వివిధ ప్రభుత్వాలు తమ అవసరాలకు భూములను వేలం వేయడంతో కబ్జాలకు గురై.. నేడు 1500 ఎకరాలకు పరిమితమైందన్నారు. ఈ భూమిలో 400 ఎకరాలను నేడు రాష్ట్ర ప్రభుత్వం వేలంపాటకు సిద్ధం చేస్తున్నదని.. దాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వివిధరకాల పక్షులు, జంతువులు, నీటి కుంటలతో వేలాది చెట్లు కలిగి జీవవైవిధ్యం నెలకొని ఉందన్నారు. దాంతో ఇది ప్రజలకు ఆక్సిజన్ పార్కులా ఉపయోగ పడుతుందన్నారు. పట్టణాలను కాంక్రీట్, జంగల్‌గా మార్చితే భవిష్యత్ తరాలకు మంచి గాలి దొరకదని, యూనివర్సిటీ విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణ కోల్పోతార న్నారు. సెంట్రల్ యూనివర్సిటీ అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు కలిగి ఉన్నదని.. యూనివర్సిటీ వాతావరణని కాపాడాల న్నారు. ఈ విషయమై గత నెల రోజులుగా ఆందోళన చేస్తున్న విద్యార్థుల పై, సీపీఐ (ఎం) నాయకత్వంపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక మంలో సీపీఐ (ఎం) మండల కార్యదర్శి సందిటి రంగారెడ్డి, నాయకులు బండ్ల స్వామి, మహమ్మద్ అహ్మద్, ఐలయ్య, రాజు, ప్రవీణ్, శ్రీనివాస్, వెంకటేష్, ఎస్ ఆంజనేయులు, సంతోష్ పాల్గొన్నారు.

ఉద్యోగాలు కల్పించాలని కళా ప్రదర్శన



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ ప్రాంత ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక శాఖలో ఉద్యోగాలు కల్పించాలని బుధవారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఆటాపాటలతో కళా ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడు తూ.. తెలంగాణ తొలి బీఆర్ఎస్ ప్రభుత్వం సాంస్కృతిక సారధిని ఏర్పాటుచేసి కేవలం 550 ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు కల్పించిందన్నారు. తమ లాంటి చాలా మంది ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు మొండిచేయి చూపిం దన్నారు. గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 1000 ఉద్యోగాలను కళాకారులకు కల్పిస్తామని హామీ ఇచ్చి.. మేనిఫెస్టోలో కూడా పెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వం సాంస్కృతిక సారధిలో ఉద్యోగాల కల్పన వేగవంతం చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం అధ్యక్షులు తాడూరి సురేష్ ఉపాధ్యక్షులు పొన్నాల అశోక్, ప్రధాన కార్యదర్శి కొడముంజ రవీందర్, సలహాదారులు గడిపే చిన్న, కళ్లెం లక్ష్మణ్, కందారపు చంద్రమౌళి, గజ్జల వినోద, గొల్లపల్లి వినోద్ తదితరులు కళాకారులు పాల్గొన్నారు.

అనాథ పిల్లను కేజీబీవీలో చేర్చిన కలెక్టర్... వదిలిపెట్టిన సిబ్బంది

- కేజీబీవీ నుంచి విద్యార్థి మాయం
- అధికారుల నిర్లక్ష్యం అంత ఇంతా కాదు
- ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్న సిబ్బంది
- ఎస్ఓ నిర్లక్ష్యంపై పోషకుల ఆగ్రహం



నవతెలంగాణ-పాపన్నపేట

తల్లిదండ్రులు ఎవరూ లేని ఒక విద్యార్థినినీ సాక్షాత్తు జిల్లా కలెక్టర్ రావుల్ రాజ్ స్వయంగా తీసుకువచ్చి పాపన్నపేట కేజీబీవీలో చేర్పించారు. సంబంధిత కేజీబీవీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఆ విద్యార్థి మాయమైన సంఘటన పా పన్నపేట కేజీబీవీలో బుధ వారం వెలుగుచూసింది.

మెదక్ బాలసదనములో అనాధగా ఉన్న ఒక బాలికను దయార్ద్ర హృదయుడైన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తీసుకువచ్చి ఇటీవల పాపన్నపేట కేజీబీవీ హాస్టల్లో ఎనిమిదో తరగతిలో జాయిన్ చేశాడు. ఆ బాలికను కనురెప్పలా చూసుకోవలసిన కేజీబీవీ అధికారులు కనీసం పట్టించుకోలేదు. దీంతో ఎనిమిదో తరగతి చదువుతున్న ఆ విద్యార్థిని బుధవారం ఉదయం మా యమైన సంఘ టన జిల్లా వ్యాప ంగా సంచలనం సృష్టించింది. అయితే ఇటీవల ఎస్ ఒ గా బాధ్యతలు చేపట్టిన బాల లక్ష్మి విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించ డం మూలంగానే ఆ బాలిక మాయమైందని, కేజీబీవీ పాఠశాల లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కనీసం విధులను పట్టించుకోకుండా చాలామంది నైట్ డ్యూటీకి గైర్ హాజర్ అవుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా ఒకరిద్దరు తప్ప మిగతావారు సమయ పాలన పాటించడం లేదన్న ఆరోపణ సైతం ఉన్నాయి. ఏది ఏమైనా పాఠశాల చుట్టూ పూర్తిగా దుర్భేద్యమైన ప్రహరీ రక్షణ గోడ ఉన్నప్పటికీ ఆ విద్యార్థి ఉదయం అటెండెన్స్ తీసుకోగానే గల్లంతు అవడం వెనుక అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఈ విషయమై సంబంధిత సిబ్బంది జిల్లా విద్యాశాఖ అధికారి తో పాటు బాల సదనం సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన పాఠశాలకు చేరుకొని సమగ్ర విచారణ జరుపుకున్నారు. ఒక మైనర్ బాలిక మాయమవడంతో ఈ విషయం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన పాఠశాల సిబ్బందిపై చర్య తీసుకోవాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

స్వాతంత్రం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న

- టీజీఐఐసీ చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి
- కలెక్టరేట్లో సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి
- బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడు
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

మొగులాయి నిరంకుశ పాలనపై బడుగు బలహీన వర్గాల ప్రజలను ఐక్యం చేసి పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అని టీజీఐఐసీ చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315వ వర్ధంతి కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విపరీతమైన పన్నుల భారం సామాన్యులపై మోపుతు నిరంకుశ పాలన సాగించిన పాలకులపై బడుగు బలహీన వర్గాల ప్రజలను ఏకం చేసి సైన్యంను ఏర్పాటు చేసి మొగల్ సామ్రాజ్యంపై ఎదురు తిరిగి తన ప్రాంతానికి స్వతంత్రం తెచ్చుకున్న ఘనత సర్దార్ సర్వాయి పాపన్నదన్నారు. సామాన్య ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన మహనీయుడన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకొని నేటి యువత సమాజంలో జరుగుతున్న అవినీతి ఆక్రమాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... సామాన్య ప్ర జలపై మొగల్ సైనికుల మొగ ల్ పాలకుల అరాచకాలను నిరసిస్తూ సామాన్య ప్రజలను ఏకం చేసి తి రుగు బాటు చేసి త న ప్రాంతానికి స్వాత ంత్రాన్ని ప్రకటించుకున్న మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. బడుగు బలహీన వర్గాల్లో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పణంగా పెట్టి మొగల్ సైనికులపై తిరుగుబాటు చేశాడన్నారు. అలాంటి మహనేతను స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇలాంటి మహనీయుల చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయడం వల్ల భవిషత్ తరాల చిన్నారులకు మన దేశ సంస్కృతి సంప్రదాయాలు స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల చరిత్రను తెలుసుకున్న కలుగుతారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా గౌడ కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పద్మజ రాణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్, వివిధ సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌ను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

- కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌ను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో అన్ని రంగాలల్లోనూ అభివృద్ధి చేస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి అన్నారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డులో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ రామ్మూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తొందరలోనే గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తిచేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని రాష్ట్రంలో నెంబర్‌వన్‌గా చేసేం దుకు మంత్రి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాడ న్నారు. మార్కెట్ యార్డులో అన్ని విధాల రైతులకు సదుపా యాలు కల్పించామని, వరి ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. హుస్నాబాద్ ప్రాంత రైతులు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రవీందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు, సింగిల్ బిండో డైరెక్టర్లు లు బొంగోని శ్రీనివాస్ గౌడ్, మడత యాదవ రెడ్డి, పున్న సది , సొసైటీ సీఈఓ తిరుమల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుకులకు కేసీఆర్ దిశానిర్దేశం



నవతెలంగాణ-మర్కుక్

ఉమ్మడి మెదక్, నిజామాబాదు జిల్లా బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ఎస్ దిశానిర్దేశం చేశారు. వరంగల్ జిల్లాలోని ఎక్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ వజ్రోత్సవ సభ వేడుకల నిర్వహణ సన్నాహక భాగంలో బీఆర్ఎస్ దళపతి కేసీఆర్ మర్కుక్ మండల పరిధిలోని ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసుగు చెంది బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ వజ్రోత్సవ సభ వేడుకలకు బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల పార్టీ అధ్యక్షులు కె.ప్రభాకర్ రెడ్డి, చింత ప్రభాకర్‌లు, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నేతలు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్ బిగాల గుప్త, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు అశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులున్నారు.

అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

- ఆఫీసులోకి వచ్చి నిర్బంధిస్తారా ప్రజా పాలన అంటే ఇదేనా..?
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలంపాటను ఆపాలని ప్రశ్నించిన విద్యార్థుల, సీపీఐ(ఎం) నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి డిమాండ్ చేశారు. విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం శాంతియుతంగా నిరసనకు వెళుతుంటే అక్రమంగా పోలీసులు నిరసనకు వెళ్లకుండా నాయకులను ఆఫీసులో దిగ్బంధించి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గచ్చిబౌలిలోని 400 ఎకరాల యూనివర్సిటీకు సంబంధించిన భూములను ప్రభుత్వం వేలంపాటను తక్షణమే ఆపి విశ్వవిద్యాలయానికి భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. భూమిలోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశిస్తే పర్యావరణం దెబ్బతింటుందని జీవ వైవిధ్యం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నూతన భవనాలు, వసతి గృహాలు కోర్సులు తదితర అనేక అవసరాలకు ఉపయోగపడే భూములను విశ్వవిద్యాలయానికే కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ప్రజల న్యాయమైన డిమాండ్‌ను ఆలోచన చేయకుండా ప్రశ్నించిన విద్యార్థులను రాజకీయ పార్టీలను నిరంకుశంతో అణచివేస్తుందని విమర్శించారు. యూనివర్సిటీకి సంబంధించిన భూముల పై ప్రభుత్వం అడుగుపెట్టి అర్హత లేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన సీపీఐ(ఎం) నాయకత్వాన్ని విడుదల చేసి విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను కలుపుకొని దీర్ఘ కాల ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకురాలు మనీ, పద్మమ్మ, గంగమ్మ, దుర్గమ్మ పూలమ్మ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలి

-సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంతో పాటుగా అనేక గ్రామాల్లో మంజీర నీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయివేట్ మినరల్ వాటర్ కొనుకొని తాగాల్సి వస్తుందని తెలిపారు. మిషన్ భగీరథ అధికారులు మాత్రం స్పందించటం లేదు అని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని కోరారు. మున్సిపల్, గ్రామాలలో చెడిపోయిన బోర్లు వెంటనే రిపేర్ల్ చేయించాలని అన్నారు. త్రాగు నీటి సమస్య రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



విద్యార్థులకు నీటి కష్టాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహంలో బోరు పాడవడంతో విద్యార్థులు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. బుధవారం సాయంత్రం 3 గంటలకు బోరు రిపేర్‌కు రావడంతో విద్యార్థులకు నీటి కష్టాలతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇంద్ర కాలనీ వెళ్లే దారిలో మున్సిపాలిటీ నిర్మించిన నీళ్ల ట్యాంక్ నుండి విద్యార్థులు బకెట్లో నీళ్లు మోసుకొని రావడం జరిగింది రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో విద్యార్థులకు ఏమైనా జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారు. కనీసం అధికారులు నీటి ట్యాంకర్ తెప్పించాలన్న స్పృహ లేకుండా పోయింది. రాత్రి 8 గంటల వరకు విద్యార్థులు నీళ్లు మోస్తూనే ఉన్నారు. నీటి సమస్య లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించిన హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతుంది. ప్రత్యామ్నయం ఏర్పాట్లు చేసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు నీటి కష్టాలు లేకుండా చూడాలని పలువురు కోరుకుంటున్నారు.

'రాజీవ్ యువ వికాస్'కు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ కార్పొరేషన్ పథకంకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాల్‌కల్ మండల ఎంపీడీవో రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 14వ తేదీ దరఖాస్తుకు గడువు ఉందన్నారు. మండలంలో ఆసక్తి ఉన్న వారందరూ ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని న్యాల్‌కల్ ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలన్నారు. మండలంలో ఇప్పటివరకు 130 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు .

కొండాపూర్ ఆర్ఐ సస్పెన్షన్.. తహసీల్దార్ బదిలీ

-వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరులో అవకతవకలకు కలెక్టర్ ఆగ్రహం

నవతెలంగాణ-కొండాపూర్



కొండాపూర్ మండలం లో ఆర్ఐ తప్పుడు పంచనామా నివేదిక ఆధారంగా తహసిల్దార్ వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరు చేశారు. ఈ విషయం కలెక్టర్కు బాధితులు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపిన కలెక్టర్, ఆర్ఐని సస్పెన్షన్ చేస్తూ తహసీల్దార్ ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధవారం తెలిపారు. వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరులో అవకతవకలకు పాల్పడిన కొండాపూర్ ఆర్ఐ మహాదేవ్ సస్పెన్షన్, ఆ పత్రం మంజూరు పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవరించిన తహసీల్దార్ ఏస్తేరు అనితను నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారిగా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

పెద్దోళ్ల బియ్యం పేదలకు పంపిణీ చేయడం సీఎం రేవంత్ రెడ్డికే సాధ్యం

- **టీజీఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి**

నవతెలంగాణ-సంగారెడ్డి



రేషన్ కార్డు ఉన్న నిరుపేదలందరికీ ధనవంతులు తినే నాణ్యమైన సన్న రకం బియ్యం అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని టీజీఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి సంగారెడ్డి పట్టణంలోని 28వ వార్డులోని చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో గత ప్రభుత్వంలో నాసిరకం బియ్యం సరఫరా కావడంతో ప్రజలు ఎవరు ఆ బియ్యం తినకపోయేవారన్నారు. ఆ బియ్యం రీసైక్లింగ్ జరగడం లేదా దళారుల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లడం జరుగుతుందన్న విషయాన్ని గ్రహించిన సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారని తెలిపారు. రేషన్ దుకాణంలో సన్న రకం బియ్యం పంపిణీ చేయడం వల్ల నిరుపేదలకు పౌష్టికాలతో కూడిన నాణ్యమైన సన్న బియ్యం అందుతాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. **జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలోని 846 రేషన్ దుకాణాల ద్వారా 3 లక్షల 78 వేల రేషన్ కార్డులకు చెందిన 12 లక్షల పైగా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తే సన్నబియ్యంలో పౌష్టికాలతో కూడిన (ఎఫ్ ఆర్ కె) బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు .సన్న బియ్యం రేషన్ దుకాణాల్లో సరఫరా చేయడం వల్ల సన్నరకం పండించే రైతులకు మద్దతు ధరకు రూ 500 రూపాయలు అదనంగా అందడంతో పాటు ప్రజలకు నాణ్యమైన సన్నారకం బియ్యం అందుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌తోపాటు జి.అనంత కిషన్, కూన సంతోష్, ప్రదీప్, డీలర్ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షకు చివరి రోజు ప్రశాంతం

-చివరి రోజు 99.83శాతం విద్యార్థుల హాజరు

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లాలో ఎస్ఎస్సి సాంఘిక శాస్త్రం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా విద్యాధికారి ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 22411 మంది కాగా 22372 మంది విద్యార్థులు హాజరయ్యారని 39 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. 99.83శాతం విద్యార్థుల హాజరు శాతం ఉందన్నారు. ప్రవేట్ విద్యార్థులు ఒక విద్యార్థి , ఒక విద్యార్థి హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు రామచంద్రపురం మండలంలోని సెయింట్ ఆర్నాల్డ్స్ హై స్కూల్, స్కాలర్స్ హై స్కూల్ పరిశీలించారు. అసిస్టెంట్ కమిషనర్ పండరి నాయక్ సంగారెడ్డి మండల లోని 6 పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్స్ 38 పరీక్ష కేంద్రాలను సందర్శించారు అని తెలిపారు.

పది పరీక్షల్లో చివరి రోజు 8 మంది గైర్హాజరు

నవతెలంగాణ-జహీరాబాద్ : పదో తరగతి పరిక్షల్లో చివరి రోజు జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లోని పరిక్ష కేంద్రాలను ఆర్డిఓ రామ్ రెడ్డి, తహసీల్దార్ రమేష్, ఎంఈఓ బసవరాజులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ.. జహీరాబాద్ మండలంలో 2531 మంది విద్యార్థులకు 2523 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు హాజరై, 8 మంది విద్యార్థిని విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. మొగుడంపల్లి మండలంలో 166 మంది విద్యార్థిని విద్యార్థులకు అందరు విద్యార్థులు హాజర య్యారన్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు లేకుండా నిర్భయంగా పరీక్షలు పాల్గొని విజయవంతంగా రాశారని తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లగూర్ల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం



పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఐఎన్ టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లగూర్ల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని బొల్లారంలోని రేషాన్ షాపులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ పార్టీ మెనిపెస్టోలో సన్న బియ్యం ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నియోజక వర్గ ఇంచార్జీ సోహైల్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

-మాజీ మంత్రి వర్యులు నియోజకవర్గ ఇన్ చార్జి డాక్టర్ ఎ.చంద్రశేఖర్

-పట్టణంలో భారీ ర్యాలీ

-హాజరైన పలువురు డీసీసీ అధ్యక్షురాలు

నవతెలంగాణ-జహీరాబాద్



రాజ్యాంగ రక్షణతోనే అందరి రక్షణనని, రాజ్యాంగాన్ని రక్షించుకుందామని మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపులో భాగంగా బుధవారం జహీరాబాద్ పట్టణంలో ఆయన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆయనతో పాటు డీసీసీ అధ్యక్షురాలు, టీఎస్ఐడీసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డిలతో పాల్గొన్నారు. ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం నుంచి ఘర్ ధాబ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ పై పార్లమెంటులో అమిత్ షా అహంకారపూరిత వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. ఓటు హక్కు కల్పించి సమానత్వాన్ని కల్పించిన అంబేద్కర్ దేవుడన్నారు. ప్రజాస్వామ్యంపై ఏమాత్రం నమ్మకం లేని బీజేపీకి పరిపాలించే నైతిక అర్హత లేదని, రాష్ట్రానికి బీజేపీ ఎంపీల వల్ల ఎటువంటి ఉపయోగం లేదని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జై సంవిధాన్ నినాదాన్ని ఒక ఉద్యమంగా గ్రామ గ్రామానికి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు రామలింగారెడ్డి, నరసింహారెడ్డి, హన్మంతరావు పటేల్, శ్రీనివాస్ రెడ్డి, మక్సుద్ అహ్మద్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, బ్లాక్ ప్రెసిడెంట్ హర్షద్ అలీ, సామేల్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా, మహమ్మద్ ముబీన్ నాయకులు ఉగ్గెల్లి రాములు, ముర్షల్, గౌస్ భాయ్, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, ఐన్టీయూసీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్, ముర్షల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల బకాయిలను వెంటనే ఇవ్వాలి

-ఫీల్డ్ అసిస్టెంట్‌ల పెండింగ్ వేతనాలను చెల్లించాలి

-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-మెదక్‌డెస్క్



ఉపాధి హామీ కూలీల బకాయిలను వెంటనే ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్‌ల పెండింగ్ వేతనాలను చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. బుధవారం సదాశివపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం మండల బృందం పరిశీలించారు. కూలీలు వారి సమస్యలను బృందం నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు మాట్లాడుతూ.. 2005లో ఉపాధి హామీ చట్టం వచ్చిందని, 2006 నుంచి ఉపాధి హామీ పనులు కూలీలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ధరలు పెరిగినప్పుడల్లా కూలి పెంచాలని చట్టాలు చెబుతున్న పాలకులు పెంచకుండా కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ల మూడు నెలల వేతనాలు, ఉపాధి కూలీల రెండు నెలల పని బకాయిలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనిచేసిన 15 రోజుల్లో ఉపాధి హామీ డబ్బులు ఇవ్వాలని చట్టం చెబుతున్న అధికారులు నిర్లక్ష్యం వహించడం సరైనది కాదన్నారు. కుటుంబ ఖర్చులకు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కావున ప్రతి 15 రోజులకు డబ్బులు చెల్లించాలని కోరారు. ప్రతి కూలీకి పనిముట్లు ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో మంచినీళ్లు, టెంట్లు, మెడికల్ కిట్‌లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచాలని, వడదెబ్బతో కూలీలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు. సమ్మర్ అలవెన్స్‌ను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఎంపీల వేతనాలు పెంచుకున్నారు కానీ, కూలీలకు రోజు కూలి రూ.600లు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం వెంటనే రద్దు చేయాలని, దాంతో పనిచేసిన తర్వాత కూలీలు ఫోటోల కోసం ఒంటిగంట వరకు పని ప్రదేశంలో ఉండాల్సి వస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి 15 రోజులకు ఒకసారి కూలీ డబ్బులు ఇవ్వాలని, అధికార యంత్రాంగం చొరవ చూపాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పద్మమ్మ, మధు, సుభాష్, అంజయ్య, గాలయ్య, సరిత, వాహెదాబి, యాదమ్మ, మంజుల, రిజ్వాన, వీరన్న, కిష్టయ్య, గిరిజ, మహేందర్, శ్రీనివాస్,

విద్యార్థులకు లైబ్రరీ పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని నల్తూర్ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం లైబ్రరీ పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు రాములు సమక్షంలో ప్రథమ సంస్థ ఈ పుస్తకాలను ప్రత్యేకంగా పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలోసదరు సంస్థ ప్రోగ్రాం సమన్వయకర్త సుధాకర్, జిల్లా సమన్వయకర్త రామలక్ష్మి, జిన్నారం మండలం కోఆర్డినేటర్ సంగీత , పలువురు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పేదలకు వరం

-కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం



సన్న బియ్యం పేదలకు వరమని కాంగ్రెస్ బొల్లారం మున్సిపల్ అధ్యక్షులు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై బొల్లారంలోని వివిధ చౌక ధరల దుకాణాలలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం కట్టుబడి సన్న బియ్యం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా పెద్ద ఎత్తున ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు చంద్రారెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డి,వారాల గోపాలమ్మ, అబ్దుల్ బషీర్, శ్రీధర్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీటీ ఉపాధ్యాయురాలు విధుల నుంచి తొలగింపు

నవతెలంగాణ-సంగారెడ్డి

రామచంద్రపురం మండలం ఎంపీపీ ఎస్ మయూరి నగర్‌లో గల పాఠశాలను జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు బుధవారం ఉదయం 8:20 గంటలకు సందర్శించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఎస్‌జీటీ బి.సుజాత పాఠశాలకు ఉదయం 8:45 కు హాజరు అయిందని, సదరు ఉపాధ్యాయురాలుపై అధికారుల నుంచి ఎలాంటి ముందస్తు అనుమతి సమాచారం లేకుండా డిసెంబర్ 2024 నుంచి వేరే ప్రయివేట్ వ్యక్తిని పాఠశాలలో అనధకారికంగా నియమించుకొని పాఠశాలను నడుపుతున్నారని గుర్తించడం జరిగింది అన్నారు. విధులను నిర్వహించడంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించారని ఎస్ జి టి సుజాతను విధుల నుండి తొలగించడం జరిగిందని తెలిపారు.

రామచంద్రస్వామి కళ్యాణోత్సవానికి స్థల పరిశీలన



నవతెలంగాణ-గుమ్మడిదల

రామచంద్రస్వామి నూతన దేవాలయ నిర్మాణం పనులు పూర్తి కాకపో వడంతో శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణ పరిసరాల్లో స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడానికి మున్సిపాలిటీ కమిషనర్ రఘు, గ్రామ దేవాలయ కమిటీ చైర్మెన్ మద్దుల బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మండలి తులసీదాస్ కార్యదర్శి ప్రభాకర్‌లు ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ రఘు మాట్లాడుతూ.. కళ్యాణోత్సవానికి పరిసరాలను శుభ్రం చేసి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఏప్రిల్ 6 ఆదివారం స్వామివారి కల్యాణో త్సవం ఉంటుందని గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనాలని సూచించారు

దొడ్డి కొమరయ్య జయంతిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి వేడుకలను ఏప్రిల్ 3న సంగారెడ్డిలోని ఆదివారం అంగడిలో ఉన్న దొడ్డి కొమరయ్య విగ్రహం వద్ద సంగారెడ్డి జిల్లా బీసీ వెల్ఫేర్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని కురుమ సంఘం జిల్లా నాయకులు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్, రామచంద్రపురం 113వ డివిజన్ బూరుగడ్డ పుష్ప నాగేష్ కురుమ పాల్గొంటారని తెలిపారు. ఉదయం 10 గంటల వరకు జిల్లాలోని కురుమ

నిరుపేదల ఇంటి స్థలాలను అమ్ముకొంటున్న దళారుల

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల మండల పరిధిలోని అన్నారం ఇందిరమ్మ కాలనీలో నిరుపేదలకు కేటాయించినటువంటి ఇంటి స్థలాలను కొంతమంది దళారులు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆ స్థలాల్లో మున్సిపాలిటీ అనుమతులు లేకుండా మజీద్, చర్చ్ లాంటి మందిరాలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. గత పాలకులు 261 సర్వే నంబర్లు నిరుపేదల కోసం 613 మంది లబ్ధిదారులకు 60 గజాల చొప్పున ప్లాట్లు కేటాయించారని తెలిపారు. సుమారు మరో 100 ప్లాట్ల ఖాళీ స్థలం ఉన్నప్పటికీ కొంతమంది దళారులు వాటిని కూడా గుర్తు తెలియని ముస్లిమ్స్, క్రైస్తవులకు క్రయవిక్రయాలు చేసుకుంటున్నారని, ఈ విషయాన్ని మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. వెంటనే తాహసిల్దార్ గంగాభవాని ఆదేశాల మేరకు ఆర్ఐ పవన్ వెళ్లి అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని, అనంతరం నిర్మాణాల పత్రాలతో కార్యాలయంకు రావాలని ఆదేశించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఏమైనా నిర్మాణాలు కానీ, క్రయవిక్రయాలు కానీ, ఉన్నట్లయితే వెంటనే వాటిని తొలగించే దిశగా చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.

మహిళపై అఘాయిత్యానికి పాల్పడ్డ వ్యక్తి

నవతెలంగాణ-చౌటకూర్



మహిళపై అఘాయిత్యానికి పాల్పడిన ఓ వ్యక్తి సంఘటన మండలంలోని బొమ్మరెడ్డిగూడెం అటవీ ప్రాంతంలోని శివారులో బుధవారం జరిగింది. ఈ సంఘటన గురించి పుల్కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉనాయి. పుల్కల్ మండలం గోంగ్లూర్ తండాకు చెందిన అనిత అనే మహిళ బుధవారం ఉదయం మొర్రి పండ్లు సంగారెడ్డి పట్టణంలో అమ్ముకుందామని బయలుదేరి చౌటకూర్ మండల కేంద్రంలో ఉన్న బస్‌స్టాండ్ కు వచ్చింది. అక్కడికి వచ్చిన తరువాత ఆరోగ్యం సహకరించక పోవడంతో తిరిగి తన సోంత గ్రామానికి వెళదామని చౌటకూర్ బస్టాండ్ వద్ద కూర్చున్నారు. అంతలోని ఆమెకు తెలిసిన వ్యక్తి రావడంతో అతని బైక్‌పై ఎక్కింది. మార్గం మధ్యలో బొమ్మరెడ్డిగూడెం అటవీ ప్రాంతంలో గట్టుపై బైకును ఆపివేసి, ఆమెపై అఘాయిత్యా నికి పాల్పడు తుండగా సమీపంలో ఉన్న స్థానిక మహిళ అపాడానికి ప్రయత్నం చేసిందని, ఆ ఇద్దరు మహిళలు ఎదురు తిరగడంతో అనిత అనే మహిళ గొంతుపై కత్తితో దాడి చేసి మరో మహిళను కొట్టి అక్కడి నుంచి పరారయ్యాడన్నారు. గాయపడిన అనితను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికులు తరలించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉచిత సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరం

-బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం



ఉచిత సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరమని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని మున్సిపాలిటీలోని జ్యోతి నగర్‌లో కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ఆరు కిలోల సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరంగా మారనుందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులను స్థానికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, నాయకు లు గుండ్ల మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, శేఖర్, యువజన నాయకులు బషీర్, శ్రీను, వాసు, శ్రీను, జైరాం, ఢిల్లీ, సాయి, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

ఆన్లైన్ బెట్టింగ్ల జోలికి వెళ్లొద్దు

నవతెలంగాణ-కొండాపూర్



ఆన్లైన్ బెట్టింగ్లు, గేమ్లు జోలికి వెళ్ళి అందమైన జీవితాన్ని నాశనం చేసుకోవొద్దని కొండాపూర్ ఎస్సై భరత్ కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో అన్నారు. ఆయన ప్రకటనలో ఐపీఎల్ మ్యాచ్లు జరుగుతున్న వేళ ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడి, ఆర్థికంగా నష్ట పోవద్దన్నారు. అలాగే ఆన్లైన్ గేమ్స్ కూడా ప్రమాదకరమన్నారు. యువత తెలిసీ, తెలియక ఆన్లైన్ బెట్టింగ్ల జోలికి వెళ్ళి, నష్టపోయి, చివరకు దిక్కుతోచని పరిస్థితి లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఆన్లైన్ మోసాలకు, బెట్టింగ్లకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

నవతెలంగాణ-మనూర్

నాగల్గిద్దా, మనూర్ మండల కేంద్రాల్లో ప్రశాంతంగా పది పరీక్షలు బుధవారం రోజుతో ముగిసినాయని ఎంఈఓ రాజశేఖర్ తెలిపారు. 100 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. పరీక్ష నిర్వహణలో ఉపాధ్యాయులు తమ విధులు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు గైర్హాజరు కాకుండా ఉండటం ఉపాధ్యాయుల కృషి అని వారికీ ధన్యవాదములు తెలియజేశారు.

బస్సు, బైకు ఢీ

-ఒకరు మృతి.. మరొకరికి గాయాలు

నవతెలంగాణ-జోగిపేట



ఆర్టీసీ బస్సు, బైకు ఢీకొని ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన ఆందోల్ మండలం అన్నాసాగర్ కట్టపైన బుధవారం జరిగింది. జోగిపేట ఎస్ఐ పాండు తెలిపిన వివరాల ప్రకారం.. అందోలు గ్రామానికి చెందిన మద్దూరి అనిల్ కుమార్ (25), మరొక యువకుడు కుమ్మరి అనిల్ కుమార్ ఇద్దరు కలిసి బైక్‌పై అందోల్ గ్రామం నుంచి కిచ్చనపల్లి గ్రామనికి వెళ్తున్న క్రమంలో బైక్‌ను నారాయణఖేడ్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆందోల్ మండలం అన్నాసాగర్ ప్రధాన రహదారి మూల మలుపు వద్ద ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న మద్దూరి అనిల్ కుమార్ (25) బైక్ పై నుంచి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మరొక యువకుడు కుమ్మరి అనిల్ కుమార్‌కు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే 108 వాహనంలో జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్సలు చేసి మెరుగైన వైద్య సేవల కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలి

- అధ్యాపకులు రమేష్

నవతెలంగాణ-నిజాంపేట



రామాయంపేట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ పొందాలని కళాశాల అధ్యాపకులు రమేష్ కోరారు. బుధవారం నిజాంపేట మండలంలోని చలిమెడ గ్రామంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలలో ఉన్న వసతులను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనుభవం గల అధ్యాపకులతో ఉచిత విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు బస్ పాస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. లక్షలాది రూపాయలు చెల్లించి ప్రైవేట్ కళాశాలలో చేరవద్దని ఆయన సూచించారు. కళాశాలలో వస్తున్న ఫలితాలను ఆయన విద్యార్థులకు తెలియజేశారు. విశాలమైన తరగతి గదులతో పాటు ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన అందిస్తామన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

గురువారం | 03 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

ఆర్టీసీలో ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ ఆర్టీసీ బస్ డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు తీసుకున్న వారికి బుధవారం బస్ డిపోలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ అభినందన సభలో ఉత్తమ ఉద్యోగులను డిపో మేనేజర్ సురేఖ, డిపో ఇంచార్జ్ లక్ష్మణ్‌లు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీలో మంచి సేవలు అందించిన ఉద్యోగులను గుర్తించి ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందజేయడం జరిగిందన్నారు. ఈ అవార్డులతో మరింత బాధ్యత పెరిగిందని ఉద్యోగులకు వారు సూచించారు. ఉత్తమ అవార్డులు పొందిన ఉద్యోగులను వారు అభినందించారు. ఉత్తమ అవార్డు పొందిన వారిలో డ్రైవర్లు, కండక్టర్లు నాగమణి, రాజేశ్వరి, యాదగిరి, ముర్షద్, మురళి, జమీల్ మియా, శంకరయ్య చంద్రయ్య, మధుసూదన్, కృష్ణస్వామిలు ఉన్నారు.

రూ.6.5 లక్షలకు తైబజార్‌ను దక్కించుకున్న ఇంద్రసేనాయాదవ్

నవతెలంగాణ-మనోహరాబాద్



మండలంలోని పారిశ్రామిక ప్రాంతమైన కాళ్ళాకల్‌లో మూడవ సారి తైబజార్ వేలం నిర్వహించగా పోటా పోటీగా జరిగిన వేలం పాటలో గ్రామానికి చెందిన చీర్ల ఇంద్రసేనాయాదవ్ రూ.6.5 లక్షలకు దక్కించుకున్నారు. కాళ్ళాకల్‌లో తైబజార్ వేలం పాటను ఎంపీడీవో కృష్ణమూర్తి అధ్యక్షతన కార్యదర్శి ప్రియాంక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఇరువురి మధ్య జరిగిన వేలం పాటలో ఇంద్రసేనాయాదవ్ రూ.6.5 లక్షలు పాడడంతో కార్యదర్శి ప్రియాంక వేలంను ఇంద్రసేనాయాదవ్‌కే ఇస్తున్నట్టు ప్రకటించారు. కాళ్ళాకల్‌లో 2022లో రూ.9.25 లక్షలకు చేరింది. కాగా 2023లో జరిగిన వేలం పాటలో కనీస మద్దతు ధర రాకపోవడంతో అప్పటి కార్యదర్శి వేలం పాటను వాయిదా వేసిన అనంతరం ధరను తగ్గించాలంటూ డీపీవోకు లెటర్ పెట్టినట్టు తెలిపారు. అయినప్పటికి డీపీవో నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో అదే ధరను కొనసాగించారు. కాగా గ్రామంలో తైబజార్ వేలంకు గ్రామస్థుల నుంచి స్పందన లేకపోవడంతో వాయిదాలు వేశారు. 2025 -26 సంవత్సరానికి గాను బుదవారం నిర్వహించిన వేలం పాటలో చీర్ల ఇంద్రసేనాయాదవ్, మైలారం నర్సింహులు పాల్గొన్నారు. అనంతరం కార్యదర్శి ప్రియాంక మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిర్ణయించిన ధరలు మాత్రమే వ్యాపారుల నుంచి వసూలు చేయాలని అధికంగా వసూలు చేస్తున్నట్టు తమకు ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి, కూచారం కార్యదర్శి శ్రీనివాస్‌లతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నర్సాపూర్ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం

- సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే సునీత రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల మహాసభ ఏర్పాటు చేయనున్నందున బుధవారం ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా ఆయా నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో, మాజీ ఎమ్మెల్యేలతో, ముఖ్య నేతలతో కేసీఆర్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్ల కోసం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నర్సాపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరయ్యారు.

రెండు బైకులు ఢీ, ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నిజాంపేట



సిద్దిపేట జిల్లా భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేట్ గ్రామానికి చెందిన చింతకింది భాను(32) పోతారెడ్డిపేట్ గ్రామం నుంచి మెదక్ జిల్లా చేగుంట మండలం పులిమామిడి గ్రామానికి తన బైక్ పైన పని చేసుకొనుటకు వెళ్లగా ఉదయం అతను కల్వకుంట్ల గ్రామ శివారులోని గుర్రం శ్రీశైలం వ్యవసాయ భూమి దగ్గరకు రాగానే నార్లాపూర్ వైపు నుంచి ఇదే గ్రామానికి చెందిన బెజమైన వెంకటేష్ అనే వ్యక్తి తన బైక్‌ని నిర్లక్ష్యంగా నడుపుకుంటు వచ్చి భానుకి టక్కరు ఇవ్వగా..భాను అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయినందున, అతని చిన్న నాన్న రాములు ఫిర్యాదు ఇవ్వగా ఎఫ్ఐఆర్ నమోదు చేయనైనదని స్థానిక పోలీసులు తెలిపారు.

ఇంటి తాళాలు పగల గొట్టి బంగారం, నగదు చోరీ

నవతెలంగాణ-నార్సింగి



కూతురి ఇంటి వద్ద జరుగుతున్న ఎల్లమ్మ పండుగ కోసం వెళ్లగా ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనం చేసిన సంఘటన మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శేరిపల్లి గ్రామానికి చెందిన బండారు పెంటయ్య వెల్దుర్తి మండలంలోని రామాయపల్లి గ్రామంలో కూతురి ఇంట్లో ఎల్లమ్మ పండుగ జరుగుతుండగా కుటుంబ సభ్యులతో కలిసి తన ఇంటికి తాళం వేసి వెళ్ళాడు. ఇంటికి తాళం వేసి ఉన్న సంగతి గమనించిన దొంగలు ఇంటి తాళాలు పగలకొట్టి ఒకటిన్నర తులం బంగారు చైన్, దేవుని గల్లాలో ఉన్న దాదాపు రూ.5 వేల నగదును అపహరించారు. బాధితుడు బండారు పెంటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని స్థానిక ఏఎస్ఐ శంకర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేశారు.

9వ తరగతి విద్యార్థి అదృశ్యం

నవతెలంగాణ-చేగుంట



చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతపూర్ గ్రామానికి చెందిన అంగూత్ శ్రీను కుమారుడు అంగోత్ సుధాకర్ వయసు (14) రామయంపేటలోని హాస్టల్లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. కుమారుడి ఆరోగ్యం బాగుండకపోవడంతో హాస్టల్ నుంచి స్వగ్రామానికి వచ్చాడు. ఆరోగ్యం కుదుటపడేంత వరకు ఇంటి వద్ద ఉన్నాడు. ఆరోగ్యం బాగు అయ్యాక తిరిగి తన తండ్రి శ్రీను మార్చి 11 తన కుమారుడిని చేగుంట గాంధీ చౌరస్తా వద్ద రామయంపేట బస్సు ఎక్కించి తిరిగి ఇంటికి వెళ్ళాడు. ఏప్రిల్ ఉగాది పండుగకు తమ కుమారుని హాస్టల్ నుండి తీసుకొని వద్దామని హాస్టల్ వద్దకు వెళ్లగా అనారోగ్యంతో వెళ్లిన మీ కుమారుడు ఇంత వరకు హాస్టల్‌కు రాలేదని అక్కడ ఉన్న వార్డెన్ తెలుపగా ఒక్కసారిగా తండ్రి అవాక్కయ్యాడు. తమ బంధువులకు ఫోన్ చేసి తెలుసుకున్నాడు. చేగుంట పోలీస్ స్టేషన్ సంప్రదించి తమ కుమారుడు అదృశ్యం అయ్యాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

రమేష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మురళీధర్ యాదవ్

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణానికి చెందిన బీజేపీ ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, రమేష్ గౌడ్‌ను శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ కౌన్సిలర్ సురేష్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు నాగేష్ గౌడ్ ఉన్నారు..

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ముగింపు

నవతెలంగాణ-టేక్మాల్

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ముగిశాయి. టేక్మాల్‌లో మూడు సెంటర్లుండగా ఏ సెంటర్లో 170, బి సెంటర్లో 157, ధనూరా సి సెంటర్లో 126 మంది విద్యార్థులు హాజరైన్నారు. మొత్తం 471 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని మండల విద్యాధికారి తెలిపారు. ఎలాంటి వడిదొడుకులు లేకుండా విద్యార్థులు తల్లిదండ్రులు, పోలీస్ సిబ్బంది సహకరించారని చెప్పారు.

నవతెలంగాణ-నార్సింగి

మండల వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ పరీక్షల అనంతరం భవిష్యత్తుపై పలు సూచనలు చేశారు. ఇంటర్మీడియట్‌లో తీసుకోబోయే కోర్సులకు సంబంధించి పరిజ్ఞానం, కంప్యూటర్ శిక్షణ, ఇంగ్లీష్ స్పీకింగ్ లాంటి వాటి పై దృష్టి సారించాలని చెప్పారు. వీలైతే తమ పాఠశాలలోనే ఈ అంశాలపై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులకు ఇంటర్, ఐటిఐ లాంటి చదువులకు కావల్సిన సలహాలు సూచనలు ఇవ్వడానికి వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. పరీక్ష రాసిన విద్యార్థి ఒకవేళ ఫెయిల్ అయినా నిరాశ చెందవద్దన్నారు. , సప్లిమెంటరీలో మళ్ళీ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ శాంతి కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటు పాట్లకు తావుండొద్దు

- కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-నర్సాపూర్

జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 15వ వార్డులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు స్వయం గా సన్న బియ్యం పంపిణీ చేశారు. రేషన్ దుకాణానికి కేటాయించిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. ఆయా దుకాణాలకు కేటాయించిన కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదన్నారు. జిల్లాలో రేషన్ కార్డులు కలిగిన 2,13,820 మంది ప్రతీ నెల 4430.496 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేసి అండగా నిలుస్తోందన్నారు. అనంతరం రేషన్ డీలర్లు కలెక్టర్‌ను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, రేషన్ డీలర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, మాజీ కౌన్సిలర్ పంబల బిక్షపతి, ఆంజనేయులు గౌడ్, రేషన్ డీలర్లు జైపాల్, రవి గౌడ్, అశోక్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



రేషన్ షాపులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-హవేలీఘనపూర్



సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ది చేకూరుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రేషన్ షాపులో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో లబ్దిదారులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన నేపథ్యంలో లబ్దిదారులకు సజావుగా బియ్యం పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలించారు.స్వయంగా మీ కుటుంబంలో ఎంతమంది నివాసం ఉంటున్నారు..రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా బియ్యం నిల్వలు కేటాయించబడ్డాయా..? అని ఆరా తీశారు. ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో బియ్యం పంపిణీ జరిగింది, ఇంకా ఎంత మందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిం చిందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యంలో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు కలిగి ఉంటాయని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్క రికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుం దన్నారు. ఈ సన్న బియ్యాన్ని ప్రజలంతా వినియోగిం చుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ తహశీల్దార్ సింధూ రేణుక, కాంగ్రెస్ పార్టీ మండ ల అధ్యక్షుడు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మొండి పద్మారావు,ఆదిల్ పాషా, రాము, గణేష్ ప్రవీణ్, రేషన్ డీలర్ల సంఘం నాయకులు, సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

శ్రీయన్ పాలిమెర్స్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- కరెంట్ షాక్‌తో మరణించిన కార్మికుడికి నష్టపరిహారం ఇప్పించాలని వినతి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్



నవతెలంగాణ-మనోహరాబాద్

మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీయన్ పాలిమర్స్ పరిశ్రమలో యజమాన్యం అజాగ్రత్త వల్ల మరణించిన కార్మికుడికి నష్టపరిహారం అందించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ (డీసీఎల్) రవీందర్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేసినట్టు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న మధ్య ప్రదేశ్‌కు చెందిన రఘునాథ్ మిషిన్ వద్ద విద్యుత్ సరిచేస్తుండగా విద్యుత్ షాట్‌తో మరణించడం జరిగిందని పరిశ్రమలో మరణించిన కార్మికుడిని హుటాహుటిన హాస్పిటల్ తీసుకొని వెళ్ళామని యజమాన్యం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇతర రాష్ట్రాల కార్మికుల చేత 10, 12 గంటలు పని చేయించు కుంటూ వారికి కనీస వేతనాలు అమలు చేయకుండా వలస కార్మికుల చట్టాన్ని అమలు చేయకుండా ఈఎస్ఐ, పీఎఫ్, ఇతర సౌకర్యాలు కల్పించని శ్రీయన్ పాలిమర్స్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే పరిశ్రమను సందర్శించి కనీస సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేయాలని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సంగారెడ్డిని కోరినట్లు తెలిపారు. ఇట్టి విషయంపై కమిషనర్ స్పందిస్తూ త్వరలో సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

- ప్రతి నిరుపేద కూడా సన్న బియ్యంతో కడుపు నింపుకోవాలి
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసినిరెడ్డి





నవతెలంగాణ-మనోహరాబాద్

పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కూడా సన్న బియ్యంతో కడుపు నిండా అన్నం తినాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ సుహాసినిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుదవారం మనోహరాబాద్ మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సంధ్బంగా సుహాసినిరెడ్డి మాట్లాడుతూ రోటీ కపుడా మకాన్ అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రతి నిరుపేద కూడా గౌరవంగా బ్రతాకాలంటే కొంత భూమి ఉండాలనే రాష్ట్రంలో ల్యాండ్ సీలింగ్ తీసుకు వచ్చి భూమి లేని పేదలకు 35 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనన్నారు. పేదల ఆశయం ప్రకారం సన్న బియ్యం ఇవ్వాలనే లక్ష్యంతో ఇచ్చిందని గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం ఇస్తే అక్కడ తీసుకుని గల్లీలో అమ్మేవారని తెలిపారు. అలా కాకుండా బియ్యం దారి తప్ప కుండా ఉండాలనే దాంతో ప్రతి పేద వారికి సన్న బియ్యం అందిచాల రేంవత్‌రెడ్డి లక్ష్యంతో కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మాజీ ఫుడ్స్ చైర్మెన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ కౌషికారెడ్డి, అధిక సంఖ్యలో నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

తెలంగాణ ప్రభుత్వం పేదల కళలను సహకారం చేసిందని తహసీల్దార్ తులసీరామ్ అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యాన్ని బుధవారం ఆయన లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం కృతనిత్యంతో ఉందని, ఇచ్చిన మాట నిలబెట్టుకుని కోసం శతవిధాలా ప్రయత్నం చేస్తుందన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, అందులో భాగంగానే పేదలకు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సత్యనారాయణ, జిల్లా డైరెక్టర్ మల్లారెడ్డి, టేక్మాల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్తుల కిషోర్‌ఉన్నారు.

మెడ విరుపు తెగులు నివారణకు చర్యలు

- మండల వ్యవసాయాధికారి స్వేతాకుమారి

నవతెలంగాణ-మెదక్ డెస్క్



వరి పంటలో వచ్చే మెడ విరుపు తెగులు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మండల వ్యవసాయాధి కారి స్వేతాకుమారి తెలిపారు. బుధవారం ఆమె కొల్చారం మండలంలోని వివిధ గ్రామాలను సందర్శించి వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి ఈనిన దశలో మెడపైన నల్లని మచ్చలు ఏర్పడి కంకులలోని పోషకాలు అందకపో వడం వలన మెడలు విరిగి వేలాడు తుంటాయని తద్వారా గింజలు తాలుపోవడం జరుగు తుందన్నారు. మెడ విరుపు తెగులు ఆశించడానికి ప్రధాన కారణాలు నత్రజని అధిక మోతా దులో వాడటం, రాత్రి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల సెల్సియస్ కన్న తగ్గినపుడు, పగటి ఉష్ణోగ్రతలు 25-30డిగ్రీల సెల్సియస్ ఉన్నప్పుడు, గాలిలో తేమ శాతం 90 కన్నా ఎక్కువ, జల్లులు, మబ్బులతో కూడిన వాతావరణం, వారం రోజుల పాటు మంచు కురవటం, పొలం లో, పొలం గట్లపైన పొర్లమి గడ్డిజాతి కలుపు మొక్కలు ఉండటం అగ్గితెగులు వ్యాప్తి చెందటానికి చాలా దోహదం చేస్తా యని తెలిపారు. వాటి నివారణకు అధిక నత్రజనిని వాడకాన్ని నివారించాలి పైరు పై తెరులు లక్షణాలు గమనించిన వెంట నే ఐసోప్రో థయోలేన్ 1.5మీ.లీటర్ లేదా కాసు గా మైసిన్ 2.5మీ.లీటర్ నీటికి చొప్పున కలుపుకొని 10-15 రోజుల వ్యవధి రెండు సార్లు పిచికారి చేయాలన్నారు. అలాగే తెగు లు ఉధృతి ఎక్కువైనప్పుడు నెలకొన్న వాతావరణ పరిస్థి తులను బట్టి పికోక్సి స్ట్రాబిన్ ట్రైసైక్లోజం 2.0మీ.లీటర్ లేదా పికోక్సి స్ట్రోబిన్ ప్రొపికొ నజోల్ 1.0 గ్రా లీటరు నీటిని చొప్పున కలుపుకొని పిచికారి చేయాలని వారు సూచించారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ -వెల్దుర్తి



శ్రీ దేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి, శివపార్వతుల వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవం మండల కేంద్రంలో వెంకటేశ్వర దేవాలయ ప్రాంగణంలో బుధవారం ఆలయ పూజారి గిరీశ్వర్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణపతి పూజ, అఖండ దీపారాధన, స్వస్తి పుణ్యాహవాచనం, స్థాపితా దేవత మూర్తులకు స్థాపితా దేవతా విగ్రహములకు పంచామృత అభిషేకములు, సుదర్శన హెూమం నిర్వహించారు. అనంతరం శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు శాల్వాలతో సన్మానించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, నరసింహారెడ్డి, తలారి మల్లేష్, హౌస్ల మల్లేష్, అయ్యప్ప గారి శ్రీనివాస్, ముక్తాబై అశోక్ గౌడ్ ఉన్నారు.

సన్న బియ్యం పథకం చారిత్రాత్మక పథకం

- మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- మెదక్ ఎమ్మెల్యే దాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం చారిత్రాత్మక పథకమని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. బుధవారం మండలంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ సింధూ రేణుక, జిల్లా సీవీల్ సప్లై అధికారి సురేష్ రెడ్డి, డీఎం సీవీల్ సప్లై, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ నియోజకవర్గంలో 72 వేల మందికి సన్న బియ్యం పథకం ద్వారా లబ్ది చేకూరుతుం దన్నారు. ప్రజా ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డ్ కలిగిన లబ్ధిదా రులందరూ సన్న బియ్యంతో సంతృప్తిగా భోజనం చేయాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ సన్న బియ్యం పథకం ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి మనిషికి 6 కేజీల చొప్పున అందిస్తున్నట్లు వివరించారు. అనంతరం రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పరశురాం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మొండి పద్మారావు, ఆదిల్ పాషా, రాము, గణేష్, బాల్ పోచయ్య, సుభాష్, సాయి బాబు, రేషన్ డీలర్ల సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- మరిన్ని సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతాం
- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



నవతెలంగాణ-నార్సింగి

ఇచ్చిన హామీలను అన్నిటినీ అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, శాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రోహిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడుగురు లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఆగం అయిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాడిలో పెట్టిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు పరుస్తూ ప్రజా పాలనను కొనసాగిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యంగా పేదలు కూడా నాణ్యమైన భోజనం చేయాలన్న సంకల్పంతో రేషన్ దుకాణాలలో కార్డు దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్ కాంగ్రెస్ నాయకులతో పాటు ప్రస్తుతం శంకటంపేట మండలంలో ఉన్న కాసులాపూర్ గ్రామాన్ని నార్సింగి మండలంలో కలపాలని, మండలంలో అద్దె భవనాలలో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సర్వేయర్ శ్రీకాంత్, మాజీ టెలికాం బోర్డు సభ్యుడు అంచనూరి రాజేష్, మండల యూత్ అధ్యక్షులు బాచి స్వామి, పార్టీ గ్రామ అధ్యక్షులు చాంద్ పాషా, ఎమ్.ఎస్.ఎస్.ఓ నాయకుడు చందూ యాదవ్, మాజీ సర్పంచ్ తాళ్ళ కృష్ణా గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రుక్కుద్దిన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వాటర్ మెన్ బ్యాగరి కిష్టయ్య తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయంతో పాటు నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన బెస్త బాలమణి అనారోగ్యంతో బాధపడుతున్నందున బాధిత కుటుంబానికి పరామర్శించిన మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారికి రూ.5 వేల, ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలను తప్పకుండ ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల సాలమ్మ, సీనియర్ నాయకులు బొగ్గుల యాదగిరి, కుమ్మరి శంకర్, చిక్కుడు బాలేష్, చెర్విరాల అశోక్ గుప్త, బొగ్గుల విజయ్, ఉట్ల శ్రీనివాస్, రవీందర్ గౌడ్, బొగ్గుల శ్రీనివాస్, బొగ్గుల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భర్మస్వామి ఆలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-శివ్వంపేట : మండలంలోని పిల్లుట్ల గ్రామ శివారులోని శ్రీ భర్మస్వామి జాతర ఉత్సవాలు ఉగాది పర్వదినం సందర్భం గా నిర్వహించగా బుధవారం భర్మస్వామి ఆలయ కమిటీ సభ్యులు హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మెన్ పిల్లి శివకుమార్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో గ్రామస్తుల సహకారంతో హుండీ లెక్కించగా రూ.ఒక లక్ష 3 వేల 630 లు, ఆదాయం వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. హుండీ ఆదాయాన్ని దేవాలయ అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు చైర్మెన్ శివకుమార్ తెలిపారు. జాతర ఉత్సవాలకు సహకరించిన గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, యువజన సంఘాలు, నాయకులు, స్వామివారి భక్తులకు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మెన్ మంగళపర్తి స్వామి, సభ్యులు బెస్త కిష్టయ్య, డాక్టర్ సంద్ర సుదర్శన్, బుర్ర మురళీ గౌడ్, పెద్దపులి సతీష్, పిల్లి మధు, గాండ్ల మహేష్, మస్కురి కన్నయ్య, ఆలయ ప్రధాన పూజారి లక్ష్మణ్ బావోజీ,పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- మెదక్ డెస్క్ : కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన సోమన్నగారి సరస్వతి (60) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కొమ్ముల రాజాగౌడ్, చింతకుంట ఏగొండ, గడ్డమీది నర్సింలు, దుర్గేష్ ముదిరాజ్, ఆంజనే యులు, నెల్లి కిష్టయ్య, జంగాగౌడ్‌లు ఉన్నారు.



కలెక్టర్‌ను సన్మానించిన ఆత్మ కమిటీ చైర్మెన్



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరిని గజ్వేల్ ఆత్మ కమిటీ డివిజన్ చైర్మెన్ మద్దూరి మల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల ఆత్మ కమిటీ చైర్మెన్‌గా మల్లారెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలు చర్చించారు. గజ్వేల్ డివిజన్లో రైతులకు కావాల్సిన సౌకర్యాలు, ఎరువులు ఫర్టిలైజర్ విషయంలో చర్చించినట్లు మల్లారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంతారావు, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, నాయకులు గోపాలరావు, హనుమంత రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఆత్మ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని.. రేషన్ డీలర్లు దొడ్డు బియ్యాన్ని ఎవరికి కూడా ఇవ్వవద్దని అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్ సూచించారు. పట్టణంలోని భారత్‌నగర్‌లోని చౌకధర దుకాణంలో సన్నబియ్యం పంపిణీని ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏప్రిల్ మాసం నుంచి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం అందజేస్తుందన్నారు. ప్రతీ కార్డుదారుడు ఈ సన్న బియ్యంను తీసుకుని లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, తహసీల్దార్ సలీం మియా, రేషన్ డీలర్లు నాగరాజు, కౌన్సిలర్ యోగి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రవాణా శాఖ అధికారిగా క్రిష్టఫర్‌కు అదనపు బాధ్యతలు



నవతెలంగాణ-సిద్ధిపేట

జిల్లా రవాణా శాఖ ఇన్చార్జ్ అధికారిగా పనిచేసిన కొండల్ రావు పదవీవిరమణ అయ్యారు. దాంతో గజ్వేల్ ఆర్టిఏ క్రిస్టఫర్‌కు జిల్లా రవాణా శాఖ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయను కలెక్టర్ మను చౌదరిని కలిసి పుష్పగుచ్చం అందించారు.

రూ.300 కూలీ అందించేలా పనులు చేపట్టాలి



నవతెలంగాణ-బెజ్జంకి

ఉపాధి హామీలో చేపట్టిన పనులకు సంబంధించి కూలీలకు నిత్యం సుమారు రూ.300 కూలీ నగదు అందించేలా పనులు చేపట్టాలని డీఆర్డీఓ జయదేవ్ ఆర్యాఉపాధి హామీ సిబ్బందికి సూచి చారు. మండల కేంద్రంతో పాటు ముత్తన్నపేట గ్రామాల్లో బుధ వారం చేపట్టిన ఉపాధి హామీ పనులను ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించి పర్యవేక్షించారు. పనుల గురించి కూలీలను అడిగి వివరాలు, సమస్యలు తెలుసు కున్నారు. ఈ కారక్రమంలో ఎంపీడీఓ ప్రవీన్,ఏపీఓ రాజబాబు, ఏపీఎం నర్సయ్య పాల్గొన్నారు.

నవోదయ సీట్ సాధించిన కేరళ స్కూల్ విద్యార్థి



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి గోరంటాల హర్షవర్ధన్ ఆరో తరగతిలో ప్రవేశానికి చొప్పదండి నవోదయ పాఠశాలలో సీటు సాధించాడు. నవోదయ సీటు సాధించిన విద్యార్థి హర్షవర్ధన్‌ను పాఠశాల చైర్మెన్, ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్, పాఠశాల యాజమన్యం బుధవారం అభినందించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అల్లే శైలేందర్ ఉపాధ్యాయు లు ఎన్. శ్రీనివాస్, ఆర్.వెంకటేష్ ఉన్నారు.

పేదవారికి చేదోడు వాదోడుగా ఉంటా



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

ప్రతీ పేదవాడికి అండగా ఉండి తోచిన సాయాన్ని అందజేస్తానని టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు అన్నారు. గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన మాచపురం మల్లయ్య, యాదమ్మ దంపతుల కుమార్తె వివాహానికి పుస్తెమె ట్టెలను బుధ వారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు తన వంతు సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, పీసీసీ కార్యదర్శి గోపాల్‌రావు,తీగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంత రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, బుచ్చిరెడ్డి, రాజలింగం గౌడ్ ,జానీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

5 శాతం రాయితీతో ఆస్తి పన్ను చెల్లించండి

నవతెలంగాణ-దుబ్బాక

ఆస్తి పన్ను చెల్లింపుదారులకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ఎర్లీ బర్డ్ ఇన్సెంటివ్ ద్వారా 5 శాతం రాయితీని కల్పిస్తున్నట్టు దుబ్బాక మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30 లోగా మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తలు వహించాలి



నవతెలంగాణ-దుబ్బాక

ఎండలు తీవ్రతరమవుతున్న వేళ వడదెబ్బ తగలకుండా ఉపాధి కూలీలు జాగ్రత్తలు వహించాలని ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ అన్నారు. దుబ్బాక మండలం రాజక్కపేటలో ఉపాధి హామీ చట్టం ద్వారా చేపడుతున్న పనులను పంచాయతీ సెక్రటరీ రవికుమార్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు.

గిరిజన ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

రేవంత్ రెడ్డి సర్కార్ గిరిజన ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వాలని బీజేపీ గిరిజన నాయకులు మోహన్ నాయక్, రైనా నాయక్ అన్నారు. లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ.. రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడికి బుధవారం బయలుదేరిన గిరిజన నాయకులను అక్కన్నపేట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో 47 లక్షల మంది బంజారాలు ఉన్నారని, వారికి తప్పకుండా మంత్రి పదవి ఇవ్వాలన్నారు. లేదంటే కాంగ్రెస్ నాయకులను అడుగడుగున అడ్డుకుంటామని హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలకు మైక్‌సెట్, డ్రమ్స్ అందజేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణంలోని పెద్దమ్మగడ్డ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1991-92 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు.. తాము చదువుకున్న పాఠశాలకు మైక్‌సెట్, ప్రార్థన సమయంలో వాడే డ్రమ్స్, గజ్జెలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలిచి పాఠశాల, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులు తమకు తోచినంత సాయాన్ని పేద విద్యార్థులు చదువుకునే ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలకు అందజేస్తే.. సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, పూర్వ విద్యార్థులు తాటికొండ పంచాక్షరి, వంగర వేణుగోపాల్, వీరబత్తిని రమేష్,బురగోని తిరుపతి గౌడ్, ఇప్పకాయల భాస్కర్, కాసుల రవి, కొంగరి శ్రీధర్, పుట్టరాజు, దొంతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లకు మర్మమతులు

నవతెలంగాణ వార్తకు స్పందన



నవతెలంగాణ-మిరుదొడ్డి

మండలంలోని లింగుపల్లి గ్రామంలో 'నేలపైనే విద్యుత్ వైర్లు' అనే శీర్షికన నవతెలంగాణ దినపత్రికలో బుధవారం ప్రచురితమైన వార్తకు విద్యుత్ అధికారులు స్పందించారు. విద్యుత్ శాఖ అధికారి రామచంద్రరావు ఆదేశానుసారం సిబ్బంది వెంటనే విద్యుత్ తీగలకు మరమ్మతులు చేపట్టారు. దాంతో పలువరు రైతులు హర్షం వ్యక్తం చేశారు. డీఈ వెంటనే స్పందించిన ందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సన్నబియ్యం పేరుతో ప్రభుత్వం మభ్యపెడుతోంది

నవతెలంగాణ-బెజ్జంకి

గత కరోనా కష్టకాలం నుంచి నేటి వరకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిరుపేదలకు ఉచితంగా 5 కిలోల బియ్యం పంపిణీ చేస్తోందని.. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ పేరునా ప్రజలను మరోసారి మభ్యపెడుతోందని బీజేపీ కిసాన్ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చొరవతో నిరుపేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న రేషన్ దుకాణాల్లో పీఎం మోడీ,ఎంపీ బండి సంజయ్ ఫోటోలు ఏర్పాటుచేయాలనిడిమాండ్ చేశారు. మండలాధ్యక్షుడు కొలిపాక రాజు, మండల నాయకులు సాన వేణు, ఒగ్గు కనుకయ్య, బుర్ర కిషన్ గౌడ్, పవిత్రపు శివ చరణ్, ఎలుక శ్రీశైలం, బురా సాయి రాం పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం

- ఇందిరమ్మ ఇండ్ల పథకంతో నిరుపేదలకు ఇళ్లు..
- రాష్ట్ర హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ వీ.వీ.గౌతమ్



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

ఇండ్లు లేని పేదల సొంతింటి కలను సాకారం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని రాష్ట్ర హౌజింగ్ స్పెషల్ సెక్రటరీ వి.పి. గౌతమ్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి జిల్లా అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు 400 స్క్వేర్ ఫీట్ల స్థలంలో 5లక్షల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, నిర్మాణాలకు సంబంధించి పంచాయితి సెక్రటరి బాధ్యత వహించేలా చూడాలన్నారు. లబ్దిదారులకు ఆర్థిక భారం పడకుండా నిర్మాణ పనులపై అవగాహన కల్పించడంతో పాటు అధికారులు క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షించాలన్నారు. మండల సమాఖ్య, స్వయం సహాయ సంఘాల ద్వారా 1 లక్ష రుణం ఇప్పించేలా చూడాలని సూచించారు. మొదటి విడతలో కుటుంబంలో ఒక్కరికి మాత్రమే అవకాశం కల్పించాలన్నారు.మున్సిపాల్టీల్లో సర్వేలను పకడ్బందీగా చేపట్టాలని, ఎల్1 దరఖాస్తులను మొదటగా పరిశీలించి అనంతరం ఎల్2 దరఖాస్తులు పరిశీలించా లన్నారు. రి వెరిఫికేషన్ పకడ్బందీగా జరపాలని ఆదేశించారు. అనంతరం జిల్లాల వారీగా ప్రగతిని, చేపడుతున్న కార్యచరణను గురించి అధికారులను అడిగి తెలుసుకుంటూ పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. జిల్లా ఐడిఓసి నుండి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్, హౌసింగ్ పిడి దామోదర్ రావు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

భద్రాచలం కళ్యాణానికి తరలిన 250కిలోల గోటి తలంబ్రాలు

- జడ్జి ప్రియాంక చేతుల మీదుగా రామకోటి రామరాజుకు అందజేత



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

భద్రాచల సీతారాముల కళ్యానానికి తెలంగాణ రాష్ట్రం నుంచి 250 కిలోల గోటి తలంబ్రాలు తరలివెళుతున్నాయని గజ్వేల్ సివిల్ జడ్జి ప్రియాంక అన్నారు. ప్రజ్ఞాపూర్ త్రిశక్తి ఆలయాన్ని బుధవారం ఆమె దర్శించుకున్నారు. అనంతరం గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత 40రోజుల నుండి గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గ్రామ, గ్రామాన తిరిగి తలంబ్రాలు సేకరించా రన్నారు. ప్రతి భక్తునిచే రామ నామాన్ని స్మరింపజేసి 250కిలోల గోటి తలంబ్రాలను సిద్ధం చేపించరన్నారు. రామకోటి రామరాజు చేపట్టిన గోటి తలంబ్రాల కార్యక్రమం అద్భుతం అని కొనియాడారు. మూడోసారి భద్రాచల రాముని కల్యానానికీ గోటి తలంబ్రాలు లక్షల మంది భక్తులను ఓలిపించి అందించడం సంతోషమన్నారు. 250కిలోల తలంబ్రాలలో తన వంతుగా ఓలిచి అందించే భాగ్యం కలగడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో త్రిశక్తి ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

- మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానా
- 12మందికి,రూ.8వేల700వందలు ఫైన్.
- ట్రాఫిక్ సిఐ మురళి



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి హెచ్చరించారు. బుధవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన 12 మందికి జరిమానా, 1 వ్యక్తికి 2 రోజులు జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్‌పల్లిరోడ్డు, సంగాపూర్‌రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేశామన్నారు. ఈ తనిఖీల్లో 12 మంది వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని.. గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక, న్యాయమూర్తి ముందు హాజరుపరుచా మన్నారు. విచారణ చేసి 12మందికి రూ.8,700 జరిమాన, ఒకరికి 2 రోజులు జైలు శిక్ష విధించారన్నారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని, అమూల్యమైన ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు అన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగులపల్లి శ్వేతా వెంకన్న



నవతెలంగాణ-మద్దూరు

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి అధిక లాభాలు పొందాలని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగులపల్లి శ్వేత వెంకన్న సూచించారు. మద్దూరు మండలంలోని నర్సాయపల్లి, మద్దూరు గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్‌రెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు ముందుగానే అందుబాటులోకి తెచ్చిందన్నారు. కాబట్టి రైతులు పంటను దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మేక మల్లేశం, జిల్లా నాయకులు సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, ఏవో రామకృష్ణ, ఏపీఎం బాబురావు, సీసీలు, సిద్ది మల్లయ్య, ప్రేమలత, మహేందర్, ఏఈఓ రాజు, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, వివోఏలు, గీత గ్రామైక్య సంఘం తదితరులు పాల్గొన్నారు.

సీఎం తినే బియ్యమే ప్రజలకు కూడా..



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ బియ్యం తింటున్నారో రాష్ట్ర ప్రజలు కూడా అదే బియ్యంతో భోజనం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిందని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్, చింతమడక గ్రామాల్లో సన్న బియ్యం బియ్యాన్ని రేషన్‌కార్డు దారులకు కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పదేండ్ల పాలనలో దొడ్డు బియ్యం పంపిణీ చేసి ప్రజలను తీవ్ర అవస్థలకు గురి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగా.. 'నేను చేసిన భోజనమే.. రాష్ట్ర ప్రజలు కూడా చేయాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ప్రజలకు ముఖ్యమంత్రి రుణం తీర్చుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చిరెడ్డి, మండల శాఖ నాయకులు అంజిరెడ్డి, మాజీ సర్పంచులు సదాశివరెడ్డి , దేవేందర్ రెడ్డి, రాజ్ మహమద్, గ్రామ శాఖఅధ్యక్షులు ఎల్లయ్య, ఆంజనేయులు, సత్యనారాయణ, మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-సిద్దిపేట

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్న విద్యార్థుల పై పోలీసులు చేసిన లాఠీచార్జిని ఖండిస్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఉస్మానియా యూనివర్సిటీ సబ్ క్యాంపస్ లో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదా రులకు వేలంవేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. యూనివర్సిటీలో జీవవైవిధ్యం గల అడవి ఉందని..అందులో వివిధ రకాల పక్షులు, జింకలు, కుందేళ్ల లాంటి వన్య ప్రాణులు అనేకం ఉన్నాయని అన్నారు. జీవవైవిధ్యం గల ఈ అడవిని విధ్వంసం చేయడానికి రేవంత్ ప్రభుత్వం చేస్తున్న చర్యలపై మండిపడ్డారు. ప్రభుత్వ చర్యను వ్యతిరేకిస్తూ గత నాలుగు రోజుల నుండి హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళన చేస్తుంటే ఈరోజు వారిపై రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి తీవ్రమైన లాఠీచార్జ్ జరిపిందని, భూములను కాపాడాలని కోరుతున్న వారందరి పైన అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన ఏడవ గ్యారంటీ ప్రజాస్వామిక పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. తక్షణమే విద్యార్థుల పైన మోపిన అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలని ,యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బత్తుల అభిషేక్ భాను, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్, నాయకులు శివకుమార్, నరేష్ ,శివ, అభి, శ్రీకాంత్, చంద్రశేఖర్, అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్‌కు 'మెర్సిడెస్‌బెంజ్ బివిజనీర్స్ ఫెలోషిప్'



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్‌పేట భూంపల్లి మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన జర్ర రవీందర్, బాలమణిల దంపతుల కుమారుడు స్వామినాథన్ ప్రతిష్టాత్మకమైన 'మెర్సిడెస్‌బెంజ్ బివిజనీర్స్ ఫెలోషిప్'కు ఎంపికయ్యారు. ప్రపంచవ్యాప్తంగా 1,000 మంది యువ ఇన్నోవేటర్లను మెర్సిడెస్ బెంజ్ ఎంపిక చేస్తుంది. అందులో తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లా వాసికి అవకాశం దక్కడం గర్వకారణం. సస్టైనబిలిటీ, పర్యావరణ పరిరక్షణ, మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించే ప్రఖ్యాత అంతర్జాతీయ ఫెలోషిప్. ఇది. దీని ద్వారా ఆర్థిక సహాయం, శిక్షణ, గ్లోబల్ మెంటారింగ్,లీడర్‌షిప్ డెవలప్ మెంట్ లభిస్తాయి. 20,000 వరకు గ్రాంట్, ఇంటెన్సివ్ లెర్నింగ్ ప్రోగ్రామ్, ప్రపంచవ్యాప్తంగా నిపుణుల మద్దతు లభిస్తుంది. ఈ ఫెలోషిప్‌లో భాగంగా స్వామినాథన్‌ను మెర్సిడెస్ బెంజ్ పూర్తిగా ఫండెడ్‌గా జర్మనీ, ఢిల్లీ, ముంబైకి తీసుకెళుంది. అక్కడ ప్రపంచస్థాయి ఇన్నోవేటర్లతో నెట్‌వర్కింగ్, మాస్టర్‌క్లాస్‌లు, లోకల్ సమ్మిట్స్, మరియు పరిశ్రమ నిపుణుల మెంటారింగ్ పొందే అవకాశం ఉంటుంది.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

- బెలెనో కారు, మూడు బైక్‌లు దగ్ధం
- అప్రమత్తతతో తప్పిన ప్రాణ నష్టం



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

సిద్ధిపేట పట్టణంలోని మారుతినగర్‌లో మంగళవారం అర్థ రాత్రి ఓ ఇంటిలో అగ్నిప్రమాదం సంభవించింది. పట్టణానికి చెందిన బెల్లం కొండ వెంకటేశ్వరరావు ఇంట్లోనీ పై అంతస్తులో సుమారు 12గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దాంతో ఇంటిముందు పార్క్ చేసి ఉన్న ఒక్క బెలెనో కారు, మూడు బైక్‌లు పూర్తిగా మంటల్లో దగ్ధమయ్యాయి.ప్రమాదాన్ని స్థానికులు గమనించి ఇంటి యజమానికి సమాచారం ఇవ్వడంతో, ఆయన ఫైర్ సిబ్బందికి తెలియజేశారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది..మంటలను అదుపులోకి తెచ్చారు. విద్యుత్ హెచ్చుతగ్గులు రావడంతోనే ఈ ప్రమాదం వాటిల్లిందని ఇంటి యజమాని తెలిపారు. ఎలాంటి ప్రాణహాని జరగపోవడంతో అంతాఊపిరి పీల్చుకున్నారు.

విద్యార్థి దశ చాలా కీలకమైంది

- గజ్వేల్ సీఐ బి.సైదా
- శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

మనిషి మనుగడలో విద్యార్థి దశ చాలా కీలకమైందని గజ్వేల్ సిఐ బి.సైదా అన్నారు. గజ్వేల్ పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లోవిద్యార్థులకు చట్టాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. మహిళల రక్షణకు చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, తదితర అంశాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. షీ టీమ్ ప్రాముఖ్యత.. మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టం, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా పరిణామాల ప్రత్యేకతల పై తెలుసుకోవాలన్నారు. డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే పరిణామాలు.. సైబర్ మోసాల పట్ల అవగాహన ఉండాలన్నారు. భరోసా సెంటర్లో పోక్సో కేసులలో 18 ఏండ్ల లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి తెలిపారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, తదితర అంశాల గురించి, చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడినా.. ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ పేదలకు ఒక వరం



నవతెలంగాణ-మద్దూరు

రేషన్ దుకాణాల్లో ఉచితంగా సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం పేదలకు ఓ వరం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి అన్నారు. మద్దూరు, దూల్మిట్ట, తోర్నాల, జాలపల్లి, వల్లంపట్ల గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలను చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలోనే ప్రప్రథమంగా పేదలకు తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తున్నదన్నారు.పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు దొడ్డు బియ్యం అందించారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారులు మధుసూదన్, రహీం, ఇంచార్జ్ ఎంపీడీవో వీర రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేక మల్లేశం, సాయిలు, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, జిల్లా నాయకులు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పేదలకు సన్న బియ్యం పథకం ఓ వరం
- టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు



నవతెలంగాణ-గజ్వేల్, గజ్వేల్‌రూరల్

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు అన్నారు. గజ్వేల్ మండలం జాలిగామ, గజ్వేల్ పట్టణంలో మల్లన్నసాగర్ కాలనీ రేషన్‌షాపుల్లో గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మెన్ మద్దూరి మల్లారెడ్డితో కలిసి సన్నబియ్యం పంపిణీని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్‌కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీతో.. ఈ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేస్తున్నదని మరోసారి నిరూపితమైందన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేపట్టి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, పీసీసీ కార్యదర్శి గోపాల్ రావు, తీగులు మాజీ సర్పంచ్ భాను ప్రకాష్‌రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమంత రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, బుచ్చిరెడ్డి, రాజలింగం గౌడ్, జానీ గౌడ్, జాలిగామ గ్రామ అధ్యక్షులు నాయకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల వేలంపాట ఆపాలి



నవతెలంగాణ-కొమురవెల్లి

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలంపాటను ఆపాలని ప్రశ్నించిన విద్యార్థుల, సీపీఐ(ఎం) నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంచా గచ్చిబౌలిలోని 400 ఎకరాల యూనివర్సిటీకు సంబంధించిన భూములను ప్రభుత్వం వేలంపాట వేయడానికి చూస్తోందని.. వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఆ భూమిలోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశిస్తే పర్యావరణం దెబ్బతింటుందన్నారు. జీవ వైవిధ్యం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నూతన భవనాలు వసతి గృహాలు కోర్సులు తదితర అనేక అవసరాలకు ఉపయోగపడే భూములను విశ్వవిద్యాలయానికే కేటాయించాలని డిమాండ్ చేశారు. భూముల పరిరక్షణ కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు చేశారని.. వారిని వెంటనే విడుదల చేసి విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దీర్ఘకాల ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా మండల కమిటీ సభ్యులు బద్దిపడిగ కృష్ణారెడ్డి, ఉల్లంపల్లి సాయిలు, తాడూరి మల్లేశం, సార్ల యాదయ్య, కనుగుల రాజు, నరేష్, మ్యకల కృపాకర్ ,ఎస్ఎఫ్ఐ డివిజన్ మండల కార్యదర్శులు తాడూరి భరత్ కుమార్, లెనిన్ రాజ్, కొమ్ము చందు ,సాయి ఎదులా ,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్



ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని గజ్వేల్ సీఐ బి.సైదా అన్నారు. గజ్వేల్ పట్టణంలోని ఇందిరా పార్కు చౌరస్తాలో బుధవారంచలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. గజ్వేల్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు గొప్ప విషయమన్నారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలు పట్టణంలో ఏర్పాటు చేయాలన్నారు. యువత వ్యాపార సముదా యాలు ముందుకు వచ్చి నీటి దానాన్ని చేయాలన్నారు. అంతే కాకుండా నివాసాల్లో పక్షుల కోసం నీటిని డబ్బాలు, తొట్టిల్లో నిలువ చేసి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, నంగునూరి సత్యనారాయణ,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసి మొక్క అందజేసిన మిషన్ భగీరథ ఎస్ఈ

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



జిల్లా మిషన్ భగీరథ సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఎస్ఈ)గా పి.వెంకట్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరిని ఆయన బుధవారం మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వేసవి కాలంలో ఎక్కడ కుడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఇదివరకు మహబూబ్‌నగర్ జిల్లా గ్రిడ్ ఈఈగా విధులు నిర్వహించి ఆయన.. పదోన్నతిపై జిల్లాకు వచ్చారు. ఇదివరకు ఇక్కడ ఎస్ఈగా పనిచేసిన శ్రీనివాస్ చారి పదవి విరమణ పొందారు.

కస్తూర్బాయ్‌కి ఘన నివాళి

నవతెలంగాణ-గజ్వేల్



మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్ మాతృమూర్తి కస్తూర్బాయ్ ఇటీవల మృతి చెందింది. కాగా బుధవారం జరిగిన దశదిన కర్మలో పలువురు ప్రముఖులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నర్సారెడ్డి, హనుమంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, సర్దార్ ఖాన్, పిసిసి ప్రధాన కార్యదర్శి నాయిని యాదగిరి, నాయకులు సమీర్, జహీర్, బీజేపీ నాయకులు జస్వంత్ రెడ్డి, రాజిరెడ్డి, రామ్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్,పద్మశాలి సంఘం నాయకులు టి.రాజు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రజాపాలన ముసుగులో లంబాడీలకు తీవ్ర అన్యాయం



నవతెలంగాణ-నంగునూరు

ప్రజాపాలన ముసుగులో లంబాడీలకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని సిద్దిపేట జిల్లా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు, తాజా మాజీ సర్పంచ్ భుఖ్యా బిక్షపతి నాయక్ ఆరోపించారు. లంబాడీ హక్కుల పోరాట సమితి పిలుపులో భాగంగా లంబాడీ లకు మంత్రి పదవి ఇవ్వాలని బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి ఇల్లు ముట్టడి తలపెట్టగా.. ఈ ముట్టడికి వెళ్లకుండా గిరిజన సంఘం నాయకులను ముందస్తుగా రాజగోపాల్‌పేట పోలసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతుందని.. ఇప్పటికైనా లంబాడీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని హితవు పలికారు. ప్రజాపాలన ముసుగులో లంబాడీల అస్తిత్వం ఆత్మ గౌరవం తో చెలగాటమాడుతున్న రేవంత్‌రెడ్డికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రాష్ట్రంలో 56 లక్షల పైగా లంబాడి జనాభా ఉన్నా.. ఇంత వరకు మంత్రి వర్గంలో లంబాడీలకు స్థానం కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. ముందస్తు అరెస్టులతో భయపడేది ఏమి లేదని, త్వరలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో లంబాడా వర్గానికి మంత్రి పదవి లేని యెడల గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

పేదలకు కడుపు నింపడానికే సన్న బియ్యం

నవతెలంగాణ-రాయపోల్



పేద ప్రజలు మూడు పూటలా కడుపునిండా సన్నబియ్యంతో భోజనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నదని మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్, తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. రాయపోల్ మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు సంయుక్తంగా పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. గతంలో ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యం కొంతమంది తినకుండా విక్రయిస్తున్నారని, పేద ప్రజలకు ఇచ్చే రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయనే ఉద్దేశంతో ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తున్నదన్నారు. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్ఐ భాను ప్రకాష్, డీలర్ హరిబాబు, కాంగ్రెస్ నాయకులు సత్తిగారి కిష్టారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, దేశమంతరెడ్డి, ప్రశాంత్, రాములు, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన తహసీల్దార్



నవతెలంగాణ-ములుగు

మండల పరిధిలోని బైలంపూర్ గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తహసిల్దార్ షేక్ ఆరిఫా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తూకంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా, టైం షెడ్యూల్ ప్రకారం పంపిణీ చేయాలని రేషన్ డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హరీష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మల శ్రీనివాస్, ప్రభాకర్ గుప్తా, ఐలయ్య యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, రామచంద్రం, నాని తదితరులున్నారు.

విద్యార్థుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించాలంటూ హెచ్‌సీయూ విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్ బుధవారం విమర్శించారు. సెంట్రల్ యూనివర్సిటీని కాపాడుకునేందుకు విద్యార్థులు చేస్తున్న పోరాటాన్ని అణచి వేయాలని పోలీసులతో లాఠీచార్జి చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునే విద్యార్థులు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని కాపాడుకునేందుకు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. విద్యార్థుల పైన కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గపు చర్యలకు పాల్పడుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించేందుకు అండగా ఉండాలని లేనిపక్షంలో విద్యార్థులమంతా ఏకమై మరో ఉద్యమానిన్న చేపడుతామని హెచ్చరించారు.

అలయన్స్ క్లబ్ నూతన గవర్నర్‌గా గందే ఈశ్వర్ చరణ్



నవతెలంగాణ-సిద్దిపేట

అలయన్స్ క్లబ్ జిల్లా నూతన గవర్నర్‌గా గందె ఈశ్వర్ చరణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉగాది సంబరాలను నిర్వహించి, ఉగాది పచ్చడిని అందరికీ పంచారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 300 మంది పేద ప్రజలకు అన్న దానం, పండ్లు, బన్నులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అలయెన్స్ క్లబ్ కుల మతాలకతీతంగా నిరుపేదలకు సహాయం చేయనున్నట్టు తెలిపారు. ఇలాంటి సంఘానికి తాను అధ్యక్షుడు కావడం సంతోషంగా ఉంద న్నారు. తనవంతుగా నిరుపేదలకు సహాయం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మ రాములు, సౌత్ మల్టిపుల్ వైస్ చైర్మెన్ మోరా అంజయ్య, బాల చంద్రం, పూర్వ గవర్నర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న విగ్రహానికి హరికృష్ణ నివాళ్లు

నవతెలంగాణ-సిద్దిపేట



సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని, సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం, కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ కుమార్ గౌడ్, దాస అంజయ్య, అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మి, రజిని, సన, ఎర్రబోలు రాజిరెడ్డి, రాకేష్ యాదవ్, అనిల్ రెడ్డి, బాలయ్య యాదగిరి, వహీద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కొమురవెల్లి

మృతురాలి కుటుంబానికిబి ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బొంగు రాజేందర్‌రెడ్డి బుధవారం ఆర్థికసాయం అందించారు. మండలంలోని గౌరయపల్లి గ్రామానికి చెందిన నల్ల రామవ్వ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటామని రాజేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల కడుపు నింపడానికే సన్న బియ్యం

నవతెలంగాణ-బెజ్జంకి

తెల్ల రేషన్‌కార్డు కలిగిన ప్రతీ నిరుపేద కడుపు నింపడానికి ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో గల రేషన్ దుకాణంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, డీలర్ యశోదతో కలిసి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని బుధవారం పంపిణీ చేశారు. నిరుపేదలకు రేషన్ కార్డులు అందించాలనే సంకల్పంతో నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం చేపట్టిందని.. అర్హులందరికి ప్రభుత్వం రేషన్ కార్డులందజేస్తుందని రత్నాకర్ రెడ్డి సూచించారు. గ్రామ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

అలాగే మండల పరిధిలోని దాచారం గ్రామంలో రేషన్ కార్డుదారులకు మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండల మహిళాధ్యక్షురాలు కనగండ్ల జ్యోతి,ఏఎంసీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, నాయకుడు బైరి సంతోష్ స్థానిక డీలరుతో కలిసి సన్న బిబియ్యం పంపిణీ చేశారు. గ్రామ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

మండల పరిధిలోని అహ్మదీపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ కుమారస్వామి, ఆర్ఐ సంతోష్ మాట్లాడుతూ.. పేదలకు కడుపు నిండా అన్నం తినే సన్న బియ్యం అందించడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరు సన్న బియ్యం తీసుకొని వండుకొని తినాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్ లక్ష్మణ్ గౌడ్, డీలర్,తిరుమల్క, అహ్మదీపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో గల రేషన్‌షాప్‌లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు వడ్డేపల్లి ప్రసాద్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతీ వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం అందించడం జరుగుతుందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఐదు, రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో చొప్పున మొత్తంగా 6 కిలోలు అందజేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్ల బాబు, శ్రీరామ్ కృష్ణ, కదుల్ల దేవేందర్, రాజు, మెతుకు కర్ణాకర్, గుర్రాల కార్తీక్, ఎల్ల మధు, గోపాల్ యాదవ్, నరేష్ యాదవ్ తదితులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పడాల రాములు మాట్లాడుతూ.. పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. గత ప్రభుత్వం 10 ఏండ్లల్లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని.. తమ ప్రభుత్వం 20 లక్షల మందిని నూతన రేషన్‌కార్డుల్లో పేర్లు చేర్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, పడాల మల్లేశం, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో గల రేషన్‌షాపులో ఉచిత సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాసరెడ్డి ఆదేశాల తో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయక ుడు సిద్ధి భూపతి గౌడ్ మాట్లాడుతూ.. రేషన్ బియ్యం అక్రమార్కుల దోపిడికి కళ్లెం వేసి.. పేదోడి కడుపు నింపడానికి సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యాన్ని రేషన్‌షాప్‌ల ద్వారా కిలో పది రూపాయలకు కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని మిల్లర్ల మాఫియా రీసైకిలింగ్ చేసేదన్నారు. నేడు ఆ అక్రమాలకు అడ్డుకట్టపడి.. పేదింటికే నేరుగా సన్న బియ్యం వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు మంతూరి లక్ష్మి శ్రీనివాస్, రత్నారెడ్డి, ఎండి జాహింగీర్, ఎండి నవాజోద్దిన్,పూదూరి మహేష్,రాములు, బాలు, రాయనర్సు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

మండలంలోని చందాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంకం స్వామి మాట్లాడుతూ.. ఈ సంక్షేమ పథకాల ద్వారా అర్హతగల కుటుంబాలకు లాభం చేకూరుతుందన్నారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆత్మకూరి రాజు, చందా సత్తయ్య, మాజీ సర్పంచ్ బెజగమ కిష్టయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ తుప్పతి రామచంద్రం, కాంగ్రెస్ నాయకులు చందనేని యాదయ్య, ఎనుముల స్వామి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

మండలంలోని లింగుపల్లి గ్రామంలో సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జోగ్యారి భాస్కర్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు దొడ్డు బియ్యం ఇచ్చి కాలం గడిపాయన్నారు. నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాగానే పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమ న్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ బిక్షపతి, గ్రామస్తులు శంకర్, అశోక్, శంకరయ్య, నాగయ్య, గాలవ భూమవ్వ తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పర్వాలేదు..

నవతెలంగాణ-గజ్వేల్



ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ మంగళవారం నుంచి ప్రారంభిం చింది. అయితే చౌకధర దుకాణాల్లో బియ్యం తీసుకుంటున్న లబ్ధిదారుల అభిప్రాయాలను తెల్సుకోగా.. వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దొడ్డు బియ్యం అప్పుడు చాలామంది లబ్ధిదారులు ఇతర దుకాణాలకు విక్రయించడంతోపాటు పక్కదారి పడుతున్నాయని ప్రభుత్వం భావించి సన్న బియ్యానికి శ్రీకారం చుట్టింది. గజ్వేల్ స్టాక్ పాయింట్ పరిధిలో గజ్వేల్, వర్గల్, ములుగు, మర్కుక్, జగదేవపూర్ మండలాలకు స్టాక్ పాయింట్ వద్ద 12 ,500 క్వింటాళ్ల బియ్యంను ప్రభుత్వం అందిస్తుంది. సన్న బియ్యం పంపిణీ ప్రారంభం కావడంతో స్టాక్ పాయింట్ పరిధిలో ఉన్న 155 రేషన్ షాపులకు ఇప్పటివరకు బియ్యం పంపిణీ జరిగినట్టు స్టాక్ పాయింట్ ఇన్చార్జి తెలిపారు.

దొడ్డు కన్నా.. సన్న బియ్యం నయం



దొడ్డు బియ్యం తినేందుకు ఇబ్బంది ఉండేది. ధనికుల వలే మేము కూడా సన్న బియ్యం తినడం సంతోషంగా ఉన్నది. ప్రభుత్వం సన్న బియ్యాన్ని కొనసాగించాలి. పేదలకు సన్న బియ్యం కొంత ఊరట ఇస్తుంది.

-లబ్ధిదారులు నందం, గజ్వేల్

సన్న బియ్యం బాగున్నాయి



సన్న బియ్యం బాగున్నాయి. గతంలో దొడ్డి బియ్యాన్ని అందరూ తినలేక పోయారు. సన్నబియ్యం కావడంతో అందరికీ ఉపయోగకరంగా ఉన్నది. బియ్యం చాలా బాగా ఉన్నాయి. ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది.

- కుమ్మరి నాగరాజు, లబ్ధిదారులు















కోర్టు ఆవరణలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సిద్దిపేట



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కోర్టుకు వచ్చే కక్షిదారులకు, ప్రజలకు చల్లటి నీరు అందించడానికి బార్ అసోసియేషన్ వారు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వేసవికాలంలో వేడి గాలులు, వడదెబ్బ నివారణకు మంచినీరు తాగడం చాలా మంచిదని, డీహైడ్రేషన్ కాకుండా నీరు రక్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మిలింద్ కాంబ్లీ , అదనపు సీనియర్ సివిల్ జడ్జి చందన, జూనియర్ సివిల్ జడ్జి తరణి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతలపల్లి జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాటికొండ రమేష్, కార్యవర్గం సీనియర్ న్యాయవాదులు రామేశ్వరరావు, హరిహరరావు, శివ చరణ్, రమేష్ బాబు, ఎన్ బాలయ్య సిరికొండ మణి, మంతూరి సత్యనారాయణ, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

అంబులెన్స్ డ్రైవర్లూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ సీఐ మురళి

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్




అత్యవసర సేవలు అందించే అంబులెన్స్ డ్రైవర్‌లు కూడా రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళీ అన్నారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అంబులెన్స్ అసోసియేషన్, వాహన డ్రైవర్లకు నిబంధనలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబులెన్స్ నడిపే వ్యక్తి తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అంబులెన్స్ వాహనం ఏ కండిషన్లో ఉందో ప్రతిరోజు చెక్ చేసుకోవాలని సూచించారు. పేషెంట్స్ లేకుండా రోడ్డుపై వెళ్లేటప్పుడు సైరన్ ఉపయోగించొద్దన్నారు. అంబులెన్స్ కు సంబంధించిన డాక్యుమెంట్స్ సరిగా ఉన్నావో లేవో చూసుకోవాల న్నారు. ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ యూనిఫాం వేసుకోవాలన్నారు. ఆసుపత్రికి ఎదుర ుగా ఉన్న రెండు గేట్ల ముందు అంబులెన్సును పార్కింగ్ చేయొద్దన్నారు. అంబులెన్సులు పార్కింగ్ ప్రదేశంలో మాత్ర మే పార్కు చేసుకోవాలన్నారు. అంబులెన్స్ డ్రైవర్ క్రమశిక్షణతో విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ డ్రైవర్స్, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి

- లేని యెడల కలెక్టరేట్ ముట్టడిస్తాం

నవతెలంగాణ-తొగుట



పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషన్ రెడ్డి, మండలాధ్యక్షులు చిక్కుడు చంద్రం డిమాండ్ చేశారు. కొనుగోలు నిలిపివేయడంతో రైతులకు మద్దతుగా కొనుగో లు కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. అనంతరం మార్క్‌ఫెడ్ డీఎంతో ఫోన్లో మాట్లాడా రు. సెంట్రల్ గవర్నమెంట్ వాటా కొనుగోలు పూర్తి అయిందని.. రాష్ట్ర ప్రభు త్వం వాటా కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. అయితే ప్రభుత్వ ఆదేశాలు రాగానే కొనుగోలు చేస్తామని అధికారి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం సరి కాదన్నారు. గతేడాది పంట వేయక ముందే ఏమి పంట వేశారని ఏఈఓలు, వ్యవసాయ అధికారి లెక్కలు రాసుకున్నారన్నారు. పంట దిగుబడి ఎంత వస్తదో అధికారులకు తెలుసు అని.. కానీ ఈసారి పంట ఎక్కువగా వచ్చిందని కుంటి సాకులు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఇంత ఇబ్బంది పడుతు న్నా స్థానిక నాయకులు, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రైతుబంధు, ఇందిరమ్మ భరోసాను ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. సొంత మండలంలో, ఇంటి పక్కనే ఉన్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మార్కెట్‌యార్డులో పొద్దుతిరుగుడు కొనుగో లుపై వెంటనే స్పందించాలని కోరారు. లేనియెడల రైతుల పక్షాన మద్దతుగా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, ఎం శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పరమేష్, యువ మోర్చా అధ్యక్షుడు బుర్ర నరేష్, బూత్ అధ్యక్షులు సందీప్, సీనియర్ నాయకులు కొత్త లక్ష్మణ్, రైతులు శెట్టి రమేష్, చక్రి ఐలయ్య పెద్ద కురుమ రాములు, దేవు నూరు బాలయ్య, గుడిసె శ్రీనివాస్, మన్నె రాజారాం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులే ప్రభుత్వాధికారులా..?

నవతెలంగాణ-బెజ్జంకి



సన్నబియ్యం పంపిణీలో ప్రభుత్వాధికారుల సమన్వయం లేకుండా కాంగ్రెస్ నాయకులే పంపిణీ చేయడం.. కాంగ్రెస్ నాయకులే ప్రభుత్వాధికారులా? అనే వాతావరణాన్ని తలపిస్తోందని బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అధికారుల పాత్ర ప్రత్యేకమని.. మండలంలో కాంగ్రెస్ నాయకులే అధికారుల పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు సన్నబియ్యం పంపిణీలో భాగస్వాములవ్వాలని లేనిపక్షంలో సంబంధిత జిల్లా పరిపాలనాధికారికి.. అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై బీజేపీ పక్షాన ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

హుస్నాబాద్‌లో జై సంవిధాన్

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



జై భాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం హుస్నాబాద్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి , చిత్తారి రవీందర్, బూరుగు కిష్ట స్వామి, కోమటి సత్యనారాయణ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నాలుగు గ్రామాల్లో జై సంవిధాన్ హుస్నాబాద్ మండలంలోని వంగరామాయపల్లి, మీర్జాపూర్, బల్లు నాయక్ తండ, జిల్లెలగడ్డ గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మెన్ బంక చందు ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మడప జైపాల్ రెడ్డి, పోలవేణి సంపత్, బొంగోని శ్రీనివాస్ గౌడ్ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూములవేలంపాట ఆపాలి

అక్రమ కేసులను ఎత్తివేయాలి
రాష్ట్ర ప్రభుత్వ, సీఎం దిష్టిబొమ్మల దహనం
సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో





నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని విద్యార్థులు, సీపీఎం నాయకుపై నిర్బంధాన్ని అక్రమ కేసులను ఎత్తివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాలస్వామి డిమాండ్ చేశారు. బుధవారం సిద్దిపేటలో సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 400 ఎకరాల యూని వర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలు, విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. హెచ్‌సియు భూములను కాపాడుకోవడానికి పోరాటం చేస్తున్న విద్యార్థులపై విచక్షణారహితంగా లాఠీచార్జి చేయడం నిర్బంధాలను విధించడం వంటివి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. విద్యార్థుల పోరాటానికి సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శశిధర్, నాయకులు సత్తిరెడ్డి, రవికుమార్, ప్రశాంత్, శిరీష, రవీందర్ రెడ్డి, అభిషేక్, భాను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల : కార్పొరేట్ పెట్టుబడిదారుల మాయలో పడి కాంగ్రెస్ సర్కారు విద్యార్థులపై, ప్రజాస్వామ్య వాదులపై నిర్బంధాన్ని ప్రయోగించి అరెస్టులు చేయడం, కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో అన్నారు. చేర్యాల పాత బస్టాండ్ వద్ద సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌సీయూ భూముల జోలికి వెళ్లకుండా ఉండాలని, భూముల వేలాన్ని తక్షణమే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. భూముల జోలికొస్తే విద్యార్థు లు, ప్రజాస్వామ్యవాదులు, వామపక్షాలు, ప్రతిపక్ష పార్టీలు చూస్తూ ఊరుకోరన్నారు. నిర్బంధాన్ని ప్రయోగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తే పతనం తప్పదని హెచ్చరించారు. పార్టీ మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, పోలోజు శ్రీ హరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, కాసెట్టి ఆంజనేయులు, కొంగరి శ్రీధర్, బియ్య సిద్దులు, శనిగరం కిష్టయ్య ,యాడారం బ్రహ్మయ్య, శనిగరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక : హైదరాబాద్ లోని సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను కార్పొరేట్ సంస్థలకు వేలం వేయాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని సీపీఐ(ఎం) దుబ్బాక మండల కార్యదర్శి సింగిరెడ్డి నవీన్ డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) నాయకులు, విద్యార్థి సంఘ ాల నాయకుల పైన పెట్టిన కేసులను వెంటనే ఉపసంహ రించుకోవాలన్నారు. ఈ మేరకు దుబ్బాక పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యూనివర్సిటీలో వందల బుల్డోజర్లను పెట్టి నేలను చదను చేయాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరు సిగ్గుచేటన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని విమర్శించారు. హెచ్‌సీయూ విశ్వవిద్యాలయానికి చెందిన భూమిని అమ్మకానికి పెట్టొద్దని.. యూనివర్సిటీ అభివృద్ధికి వినియోగించాలని కోరారు. అదేవిధంగా నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ(ఎం) నాయకులు, విద్యార్థి సంఘాలపై పెట్టిన కేసులను వెం టనే ఉపరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు సాధిక్, నాయకులు ప్రశాంత్, శ్రీనివాస్ గౌడ్, అరవింద్ పలువురు పాల్గొన్నారు.





వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోహెడ

వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సురేఖ అన్నారు.మండలంలోని కూరెళ్ళ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు దళారుల చేతిలో పడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి గిట్టుబాటు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం తిరుపతి, ఏఈవో శివకుమార్, ఫ్యాక్స్ వైస్ ఛైర్మన్ బండారి బాలరాజు, డైరెక్టర్ శ్రీశైలం, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండారి రవీందర్, సీసీ రమేష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు శారద, లక్ష్మి, రేణుక, నర్సయ్య, రాజయ్య, కుమార్, వెంకటేష్, రవి, రాజయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-సిద్దిపేట

పేద ప్రజలకు కడుపునిండా పౌష్టికాహరం తినడానికి సన్నబియ్యం పంపిణీని ప్రవేశపెట్టడం సంతోషించదగ్గ విషయమని యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సిందం శేషికాంత్ అన్నారు. ఈ మేరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం నిర్వహిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా గొప్ప ఆలోచన చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా దుబ్బాక అసెంబ్లీ ఇంచార్జ్ చెరూరుకు శ్రీనివాస్ రెడ్డి పేదల కోసం ఆలోచిస్తున్నారని కొనియాడారు. వారికి యువజన కాంగ్రెస్ తరపున కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శామ్ సుందర్ రెడ్డి, సాగర్, రాజశేఖర్ రెడ్డి, వినోద్, తుడుం ప్రశాంత్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



తీగలకుంటపల్లిలో పోచమ్మ భోనాలు

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలో బుధవారం విశ్వబ్రహ్మణుల ఆధ్వర్యంలో పోచమ్మ భోనాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సమేతంగా అమ్మవారి ఆలయం వద్దకు మహిళలు నెత్తిన భోనాలను ఎత్తుకొని, డప్పు చప్పుల్లతో, శివసత్తుల పూనకాలతో శోభాయాత్రగా బయలుదేరారు. అలాగే అమ్మవారి ఆలయం వద్ద భోనాలను ఒకచోట చేర్చి, తమ పిల్లాపాపలు, పాడి పంటలు సల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. రాబోయే వర్షాకాలంలో వర్షాలు సంమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రేవోజు శంకర్, గ్రామశాఖ అధ్యక్షుడు రేవోజు చక్రపాణి, గ్రామస్థులు రాజమౌళి, అరవింద్, శంకర్, రమణాచారి, రాజు, కుమార్, మహిళలు, కుల సంఘం నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-తొగుట



యువత ఐపీఎల్ బెట్టింగ్, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తొగుట ఎస్ఐ రవికాంత్ రావు సూచించారు. తొగుట పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకట్రావుపేట గ్రామంలో యువకులకు, గ్రామస్తులకు, ఐపీఎల్ బెట్టింగ్, ఆన్‌లైన్ మోసాలు, రోడ్ భద్రత నియమాల గురించి బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాఎస్ఐ మాట్లాడుతూ.. మానవ తప్పిదం వల్లే సైబర్‌నేరాలు ఎక్కువగా జరుగు తున్నాయన్నారు. బ్యాంకు అధికారులమని ఫోన్ చేస్తే నమ్మొద్దని, అకౌంట్, పర్సనల్ డీటెయిల్స్ గుర్తు తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. యువత ఐపీఎల్ బెట్టింగ్‌లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని కోరారు. ఆన్‌లైన్ గేమ్స్ ఆడి కుటుంబాలను సైతం రోడ్డున పడేయొద్దని సూచించారు. స్కూల్, కాలేజీకి వెళ్లే పిల్లల ప్రవర్తనను తల్లిదం డ్రులు గమనించాలన్నారు. అవసరం మేరకే సెల్ ఫోన్ వాడాలని.. గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పు డు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని.. బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, హుస్నాబాద్ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు బుధవారం అంబేద్కర్, మహాత్మాగాంధీలకు పూలమాలలు వేసి చౌటపల్లి గ్రామం నుంచి నుంచి పాదయాత్ర మొదలుపెట్టి మల్లంపల్లి, మోత్కులపల్లి, పెద్దతండా మంచినీళ్ళబండ, కేశవాపూర్, గొల్లాఎల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఐలయ్య, మండల పరిశీలకులు పెద్ది ప్రవీణ్ హాజరై మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేయాలనే కుట్రలు పన్నుతోందని తెలియజేశారు. బీజేపీ విధానాలకి వ్యతిరేకంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని దీని ద్వారా ప్రజలకు రాజ్యాంగ విలువల గురించి చెప్పాలన్నారు. అలాగే బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షుడు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

నవతెలంగాణ-నంగునూరు



ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందేలా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి దేవికీ దేవి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారాలతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ బి.లక్ష్మప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాస దరఖాస్తుల గడువును ఏప్రిల్ 14వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్నవారికి ఆదాయ ధృవీకరణ పత్రం అవసరం లేదని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలు, పురుషులకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలకు తగ్గకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుందన్నారు. 18 ఏళ్ల నుంచి 55 ఏళ్లు కలిగిన వారు ఈ పథకానికి అర్హులన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జి.సరిత,ఎంపీఓ సత్యనారాయణ, ఏఈలు ఐకేపీ ఏపీఎం, ఈజీఎస్ ఏపీఓ, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నదని.. వెంటనే సమస్యలను పరిష్క రించాలని రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు మారెడ్డి రాంలింగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన పూర్తి హామీలను నిలబెట్టుకోలేదన్నారు. రైతు రుణమాఫీ అందరికీ జరగలేదని, రైతు భరోసా కోసం రైతుల ఎదురుచూస్తున్నారన్నారు. జిల్లాలో వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ.. ఏప్రిల్ 7న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతామని, కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పన్యాల విష్ణు వర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అయిలేని మల్లికార్జున రెడ్డి, నాయకులు సామల రాజేశం, మోతుకుల లక్ష్మన్, యాదం రావు, తిరుపతి రెడ్డి, కొలన్ పాక భూపాతి రెడ్డి, పోతుగంటి వెంకట్, రాం రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక డంపు పట్టివేత

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని ఆరెపల్లి గ్రామ శివారులో అక్రమంగా డంపు చేసిన 8 టన్నుల ఇసుకను పోలీసులు బుధవారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆరెపల్లి గ్రామ శివారులో డంపు చేసిన ఇసుకను నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకున్నట్లు తెలిపారు. ఇసుక డంపును స్వాధీనం చేసుకొని తహశీల్దార్‌కు అప్పగించినట్లు చెప్పారు. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్సై అభిలాష్ అన్నారు.



సూర్యవర్మను సన్మానించిన జంగిటి శ్రీనివాస్

నవతెలంగాణ-నంగునూరు

నూతనంగా నియమితులైన సిద్దిపేట జిల్లా ఆర్టీఏ (రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ) మెంబెర్ డాక్టర్ సూర్యవర్మను ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరబోయిన సంపత్ కుమార్, చెలికాని యాదగిరి యాదవ్, అనరాజు నాగరాజు, రాగుల కృష్ణ, పిల్లి నర్సింహులు, తుపాకుల శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



'ప్రశ్నించే గొంతులు-పాలకుల అణచివేత' సభా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రజాయుద్ధనౌక గద్దర్‌పై కాల్పులు జరిగిన ఏప్రిల్ 6న హైదరాబాద్‌లో 'ప్రశ్నించే గొంతులు-పాలకుల అణచిత'పై నిరసన సభ నిర్వహిస్తున్నట్టు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. ఈ మేరకు మిరుదొడ్డి మండలం లింగుపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం సభా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గద్దర్‌పై కాల్పులు జరిపిన వారిని శిక్షించడంలో పాలకుల నిర్లక్ష్యం తగద న్నారు. ఇకనైనా రేవంత్ రెడ్డి స్పందించి.. దుండ గులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమా ండ్ చేశారు. ఏప్రిల్ 6న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఈ సభను జయప్రదం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో లింగు పల్లి అంబేద్కర్ సంఘం నాయకులు జోగ్గారి బాల బాల్ నర్సు నర్సింలు, మహేష్, రాజు, బిక్షపతి బాల రాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సేవలు ఆదర్శనీయం

నవతెలంగాణ-కోహెడ

బడుగు, బలహీనవర్గాలను ఏకంచేసిన సర్దార్ సర్వాయి పాపనగౌడ్ సేవలు ఆదర్శనీయమని పలువురు నాయకులు అన్నారు. మండలంలోని బస్వాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపనగౌడ్ విగ్రహానికి బుధ వారం పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు తాటిపాముల శ్రీనివాస్, ఉపాధ్యాక్షుడు బొడిగె నరేష్ మాట్లాడుతూ.. పాపన్నగౌడ్ ఆదర్శనీయుడని, ఆయనను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏడబోయిన సత్తయ్య, మాజీ ఎంపీటీసీ కొక్కుల రమేష్, నాయకులు యాదగిరి, తాటిపాముల సత్యనారాయణ, రాజారామ్, లచ్చయ్య, నజీర్, గణేష్, శంకర్ రాజు, లింగం తాటిపాముల, శేఖర్, శ్రీను, రాజేష్, మాంకాల రమేష్, కనకయ్య, శ్రీధర్‌రెడ్డి, తిరుపతి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్డెన్‌ను సన్మానించిన విద్యార్థులు

నవతెలంగాణ-మనూర్



మండల్ కేంద్రంలోని సంక్షేమ శాఖ వసతి గృహంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు బుధవారం వార్డెన్ రాజారెడ్డి చేసిన సేవను గుర్తించి ఆయనకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ఈ హాస్టల్ నుంచి వదలి వెళ్లడం భాదగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డెన్ మమ్మల్ని స్వంతా పిల్లలుగా చూసుకున్నారని, నాణ్యమైన భోజనం కోసం, చదువు కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని ఎలాంటి లోటు లేకుండా చూసుకున్నారని తెలిపారు. జీవితంలో మంచి భవిష్యత్‌కు పునాది వేసిన వార్డెన్‌కు ధన్యవాదములు తెలిపారు. అనంతరం వార్డెన్ మాట్లాడుతూ.. ఉన్నతమైన చదువులు చదుకొని ఉద్యోగాలు సంపాదించి క్రమశిక్షణతో మెలగాలని విద్యార్థులకు సలహాలు, సూచనలు చేశారు. మీరు సమాజంలో మంచిగా జీవిస్తే అదే నిజమైన సన్మానమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, అంబోజీ, తదితరులున్నారు.

ఉపాధి హామీ కూలీలకు టెంటు ఏర్పాటు

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు సౌకర్యాలు కల్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ హరి నందన్‌రావు గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. నీడ లేదు... నీళ్ల లేవు.... పేరిట నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన వార్తకు ఆయన స్పందించి పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు పనిచేసే చోటు వద్ద నైటి నుండి నీడ కోసం టెంట్ ఏర్పాటు తో పాటు వారికి తాగు నీటి సౌకర్యం కల్పించాలని,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు , మందులు కూడా అందుబాటులో ఉంచాలని ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం చేసే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు

నవతెలంగాణ స్పందన

అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మాజీ సీడీసీ చైర్మెన్

నవతెలంగాణ-చౌటకూర్



మండల కేంద్రంలో ఉగాది పండుగ సందర్భంగా గత మూడు రోజులుగా అన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయం నందు జాతర ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆలయ పూజారి తీర్థాల రామకృష్ణ తెలిపారు. జాతర ఘనంగా ముగించుకోవడంతో బుధవారం గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సీడీసీ చైర్మెన్, మాజీ జెడ్పీటీసీ రాంరెడ్డి సుభాష్ రెడ్డి గారి కుటుంబం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు తమ కుటుంబం తరపున భోజనాలు పెట్టడం ఎంతో సంతోషంగా ఉందని గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, చెన్నారెడ్డి, పార్యల రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోల్కారి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన అధికారులకు సన్మానం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల కార్యాలయంలో పనిచేసి పదవి విరమణ పొందిన అధికారులకు బుధవారం కార్యాలయ అధికారులు ఘనంగా బుధవారం సన్మానించారు. అందోల్ మండల సూపరిటెండెంట్ అశోక్ కుమార్, పీఆర్ఏ ఈ .మొగులయ్యలు అందోల్ మండలంలో పనిచేసిన వీరు పదవి వివరణ పొందారు. అందోల్ ఎంపీడీవో రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారులు, ఈజీఎస్, పంచాయతీ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సోమనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శశిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అమీన్‌పూర్

మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలోని ఆయన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ కాలనీవాసులు తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆశీస్సులతో నిరంతరం కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తూ ముందుకు వెళ్తున్నామని ఆయన అన్నారు. శశిధర్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో పెద్ద ఎత్తున బ్యానర్లు, హెూర్డింగ్స్,కటౌట్లు ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన పురస్కరించుకొని నాపై అభిమానాన్ని చూపించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కేంద్ర పథకాలు భేష్... నర్సింగ్ రావు



నవతెలంగాణ-జిన్నారం

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజా సంక్షేమం దృష్ట్యా విరివిగా ప్రజలకు అందుతున్నాయని బీజేపీ జిల్లా సీనియర్ నేత అండూర్ కుర్వల్ నర్సింగ్ రావు అన్నారు. అండూరు గ్రామంలో బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు.

మంచినీటి సమస్య పరిష్కారంకు వినతి పత్రం



నవతెలంగాణ-సంగారెడ్డి

మున్సిపాలిటీలో మంచి నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజినీర్ షేక్ పాషా, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్‌లకు వేరువేరుగా ఫోరమ్ నాయకులు వినతిపత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా సంగారెడ్డి మున్సిపాలిటీలో మంచి నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. పనుల కోసం వెళ్లే వారు, సామాన్య మధ్య తరగతి ప్రజలు రోజుల తరబడి నీటి సరఫరా కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేసి మున్సిపాలిటీలో నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ప్రజలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహ కార్యదర్శి గడ్డం పాండు రంగం, నాయకులు రాజు మార్క్యుంది, షఫీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా 7వ మహాసభలను జయప్రదం చేయండి









నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో ఈనెల 4, 5వ తేదీల్లో జరిగే సంగారెడ్డి జిల్లా 7వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన జోగిపేటలో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి ఏడాది విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం జరుగుతుందన్నారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్యారంగాన్ని అభివృద్ధి పరుస్తాం సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన మాట ఇచ్చి అధికారంలోకి వచ్చి15 నెలలు అవుతున్న అమలు చేయడం లేదన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ వేలాది కోట్ల రూపాయలు బకాయిలున్నాయని, వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని లేనిపక్షంలో గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు శేఖర్, కిరణ్, అనిల్ , శేఖర్, రాజు, నవీన్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి: జోగిపేటలో ఈ నెల 4, 5 తేదీల్లో నిర్వహించే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'అధ్యాయనం-పోరాటం' నినాదంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అందరికీ విద్య అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని సంఘం పనిచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీస్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. విద్యా ప్రవేటీకరణకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతున్నామన్నారు. ఈ మాసభలో జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహాసభల జయప్రదానికి ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ మహాసభలు జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభి, అరుణ్, రాజిరెడ్డి, రమేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్‌డెస్క్: ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా 7వ మహాసభలు జయప్రదం చేయాలని బుధవారం నారాయణఖేడ్ ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ.. మహాసభలు ఆందోల్ డివిజన్ కేంద్రంలోని జోగిపేట్‌లో 4, 5 తేదీల్లో జరగనున్నాయన్నారు. ఈ మహాసభల్లో రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల పట్ల అవలంబిస్తున్న విధానాలు, విద్యార్థుల భవిష్యత్తు కోసం కార్యాచరణను రూపొందించుకోవడం కోసం ప్రణాళిక వేయడం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ మహాసభలను విద్యార్థి, విద్యార్థినులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు స్వరాజ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

నవతెలంగాణ-కొండాపూర్: ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు ఈనెల 4, 5 తేదీల్లో జోగిపేటలో జరుగుతున్నాయని, ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అర్జున్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. మహాసభల్లో విద్యారంగా సమస్యలు, విద్యార్థులు సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కావాల్సిన పోరాటాలను రూపకల్పన చేసుకోవడం కోసం ఈ మహాసభలు వేదికగా అవుతాయన్నారు. అంతే కాకుండా గతంలో నిర్వహించిన పోరాటాలు పైన చర్చించి భవిష్యత్ కర్తవ్యాలు తీసుకొని వాటిపై జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. విద్యారంగం ప్రయివేటు కరణ కాకుండా నిరంతరం పోరాడుతుందని తెలిపారు.

పాపన్న స్ఫూర్తితో బహుజన హక్కుల కోసం పోరాటం

నవతెలంగాణ-సంగారెడ్డి



బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజన హక్కుల కోసం పోరాడుదామని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ అన్నారు. కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న పాపన్న విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆనాడు జరుగుతున్న మొగుల్ పాలకుల అన్యాయాలకు అరాచకాలకు వెట్టిచాకిరి విముక్తికి, పన్నుల వసూళ్ల వ్యతిరేకానికి, పోరాడి, 12 మంది తన స్నేహితులతో కలిసి పోరాటానికి నాంది పలికి 12వేల మంది సైన్యంతో దక్కన్ ప్రాంతంలో, సుమారు 21 కోటలు నిర్మించారని తెలిపారు. పాపన్న పోరాట స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు పోరాడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కోసం 5వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అరులైన నిరుద్యోగ గౌడ యువతీ యువకులకు ఇవ్వాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూమిలో గీత తాటి చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో పాల్గొని గౌడ కులస్తుల, కల్లు గీత కార్మికుల సమస్యలు పైన జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు రవి గౌడ్, యాద గౌడ్, విట్టల్ గౌడ్ వంశీ గౌడ్, బీరయ్య యాదవ్, అతిమల మాణిక్యం, అశోక్, మాజీ జెడ్పీటీసీ తదితరులు పాల్గొన్నారు.

పటాన్చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా వెన్నవరం ఆదర్శ్ రెడ్డి

నవతెలంగాణ-రామచంద్రాపురం

పటాన్చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్‌గా, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శ్‌రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించారు. బుధవారం ఎర్రవల్లి కేసీఆర్ ఫామ్ హౌస్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభకు కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డిని పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భ వించి 25 ఏళ్ల పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను జరిపేందుకు సన్నాహాలు గురించి చర్చించారు. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశాలు నిర్వహించి నేతలకు, కార్యకర్తలను ఉత్సాహ పరచాలని ఈ సందర్భంగా చర్చించారు. అలాగే ప్రతీ ఊరు నుంచి జెండా ఆవిష్కరించి, జనసమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని కెసిఆర్ సూచించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



పేలుడు పదార్థాలు, పేల్చే పద్ధతులపై అవగాహన

-రెండు రోజుల సాంకేతికత మార్పిడి కార్యక్రమం
-వక్తలుగా పరిశ్రమ విద్యా నిపుణులు

నవతెలంగాణ-పటాన్ చెరు

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'గనులు-క్వారీ పరిశ్రమ కోసం మౌలిక సదుపాయాలు, పేలుడు పదార్థాలు, పేల్చే పద్ధతుల' పై మే 9, 10 తేదీల్లో రెండు రోజుల సాంకేతికత మార్పిడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పేలుడు సాంకేతికతలో పురోగతులు, ఉత్తమ పద్ధతులను అన్వేషించడానికి పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు, నిపుణులను ఒకచోట చేర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు ప్రకటనలో.. ప్రాజెక్టు మేనేజర్లు, బ్లాస్టింగ్ ఇంజనీర్లు, నియంత్రణ సంస్థలు, అమలు చేసే ఏజెన్సీలు, తవ్వకం కాంట్రాక్టర్లు, పేలుడు పదార్థాల తయారీదారులు, ఇన్‌స్ట్రుమెంటేషన్ నిపుణులు, విద్యావేత్తలు, పరిశోధకులు తదితరులు జ్ఞానాన్ని మార్పిడి చేసుకోవడానికి, అనుభవాలను పంచుకోవడానికి, భారతీయ పరిశ్రమలో బ్లాస్టింగ్ టెక్నిక్‌లను మెరుగుపరచడంపై వ్యూహరచన చేయడానికి ఒక ప్రత్యేక వేదికగా ఈ కార్యక్రమం తోడ్పడనుందన్నారు. బ్లాస్ట్ డిజైన్, ఫలితాల్లో భూగర్భ శాస్త్రం పాత్రబీ పేలుడు పదార్థాలు, ప్రారంభ పరికరాల్లో పురోగతి, ఉపరితరం-భూగర్భ తవ్వకాల కోసం బ్లాస్ట్ డిజైన్‌బీ బ్లాస్ట్ ఫలితాల అంచనాబీ బ్లాస్టింగ్-ఉపశమన వ్యూహాల పర్యావరణ ప్రభావాలు, బ్లాస్ట్ నష్టం- ముందస్తు అంచనా-నియంత్రణ చర్యలు, నీటి కింద బ్లాస్టింగ్ టెక్నాలజీ, పట్టణ వాతావరణంలో బ్లాస్టింగ్ పద్ధతులు అనే అంశాలపై ఈ నిపుణుల మార్గదర్శనం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత నిపుణులు రిసోర్స్ పర్సన్లుగా పాల్గొంటారని, వారిలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వేదాల రామ శాస్త్రి, బెంగళూరులోని జాతీయ రాక్ మెకానిక్స్ సంస్థ పూర్వ డైరెక్టర్ డాక్టర్ హెచ్ఎస్ వెంకటేష్, ఎన్ఐటీ రూర్కెలా ప్రొఫెసర్ సింగం జయంతు, వారణాసిలోని ఐఐటీ-బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సంజయ్ శర్మ నాగపూర్‌లోని సీఎస్ఐఆర్-మైనింగ్-ఇంధన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రాములుబీ నాగపూర్ విశ్వేశ్వరయ్య ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఎస్.ఆర్. థోటే తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గనులు, క్వారీ పరిశ్రమలలో అత్యాధునిక పరిణామాలపై లోతైన అవగాహన పొందడానికి, బ్లాస్టింగ్ టెక్నాలజీ ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ఒక విలువైన అవకాశంగా అభివర్ణించారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు, ఇతర వివరాల కోసం డాక్టర్ జి. జ్యోతికుమారిని 97019 28209ను సంప్రదించాలని, jganta@gitam.edu కు ఈ-మెయిల్ చేయాలని, లేదా వెబ్ లింక్ https://forms.gle/ bcdoyFpJfNLLgj9G. ను సందర్శించాలని సూచించారు.



పలు మండలాల్లో సన్న బియ్యం పంపిణీ

















నవతెలంగాణ-రామచంద్రాపురం

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో గల రేషన్ దుకాణంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, భారతీ నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, తహసిల్దార్ సంగ్రామ్ రెడ్డి, నాయకులు పరమేశ్ యాదవ్, పర్స శ్యామ్ రావు, రాజు, మహీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అమీన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో తీసుకొచ్చిన ఉచిత సన్న బియ్యం పంపిణీ పేద ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో గల పౌరసరఫరాల దుకాణంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటడారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ ఇంచార్జి డిప్యూటీ తహసీల్దార్ చంద్ర ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనూర్: మండలంలోని ఎల్గోయి గ్రామంలో బుధవారం నారాయణ ఖేడ్ ఆర్డీఓ చక్రవర్తి సన్న బియ్యం పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించి రేషన్ దుకాణం ద్వారా ప్రజలకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట స్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.దిగంబర్ రెడ్డి, శివాజీ రావ్ పటేల్, డీలర్ అశోక్ రావ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

రాణపూర్‌లో..మండలంలోని రాణపూర్‌లో బుధవారం తహసీల్దార్ వెంకట స్వామి సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ మండలాధ్యక్షులు సుభాష్ రావ్ పటేల్, అంబ్రూత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్‌డెస్క్: పేదల తెల్ల రేషన్ కార్డుదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభంలో భాగంగా బుధవారం ముంగి గ్రామంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్ రెడ్డిలు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ సిద్దిలింగయ్య స్వామి, ముంగి శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, షకీల్, విష్ణువర్ధన్ రెడ్డి, ఇంచార్జ్ డీలర్ వీర్ శెట్టి, టేకుర్ నాగేష్, ప్రజలు గ్రామస్తులున్నారు ..

నవతెలంగాణ-జోగిపేట: ప్రజా పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ మక్త జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆందోల్ మండలం నేరడిగుంట గ్రామంలో బుధవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాండు, తహసిల్దార్ విష్ణు సాగర్, ఉప తహసీల్దార్ మధుకర్‌రెడ్డి, నేరడిగుంట మాజీ సర్పంచ్ చందులత వీరమల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్‌డెస్క్ : కోహిర్ మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని దిగువాల్, కోహిర్, చింతల్ గట్టు గ్రామంలో పీచరాగిడి తండా, మండలంలోని పలు గ్రామాలలో తహసీల్దార్ శంకర్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామలింగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాందాస్ మాజీ ఎంపీటీసీ మల్లన్న పటేల్, ఎస్టీ సెల్ వినోద్ నాయకులు, తదితరులు పాల్గొని ప్రారంభించారు.

నవతెలంగాణ-కొండాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బియ్యం పంపిణీ మండలంలోని ఆడదాస్పూర్ గ్రామంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో పంపిన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మెన్ వై.ప్రభు హాజరై మాట్లాడారు. అనంతరం కాంగ్రెస్ మండల జనరల్ సెక్రెటరీ జి.నరసింహులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్, నరసింహారెడ్డి, యూత్ ప్రెసిడెంట్ అశోక్, కిషన్ నాయక్, మల్లారెడ్డి, రాజు, ప్రవీణ్ గోపాల్, నాగేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మునిపల్లి: మండంలోని ఆయా గ్రామల్లో ఉచిత సన్నబియ్యం పంపిణి కార్యక్రమం రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మెన్ మంతూరి సుధాకర్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు పిల్లోడి సతీష్, మాజీ ఎంపీపీ తాటిపల్లి రాంరెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని మేళాసంఘం మాజీ ఎంపీపీ తాటిపల్లి రామ్‌రెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి వాణితో, అలాగే గ్రామ నాయకులతో కలిసి ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. మండలంలోని అంతారం గ్రామంలో డీలర్ మాణయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొల్లూరి మహిపాల్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, నాయకులతో కలిసి ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.

నవతెలంగాణ-జహీరాబాద్, న్యాల్‌కల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ యస్.గిరిధర్ రెడ్డి అన్నారు. బుధవారం మొగడంపల్లీ మండలంలోని మన్నాపూర్ గ్రామం, న్యాల్కల్ మండలం డప్పూర్ గ్రామం, కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామం కేంద్రాలల్లో రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.రామ్‌రెడ్డి, మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సీడీసీ చైర్మెన్ ముబీన్, కోహిర్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రాంలింగా రెడ్డి, కాంగ్రెస్ జహీరాబాద్ మండలాధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ గుండా రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాందాస్, మున్సిపల్ చైర్మెన్ మంకాల్ సుభాష్, మాజీ వైస్ ఎంపీపీలు వి.రాములు, షాకీర్ అలీ, కోహిర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంషీర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్‌డెస్క్: నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కేర్ ఆదేశాల మేరకు సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా హంగిర్గ బీ, హనుమంతరావు పెట్ గ్రామాల్లో రేషన్ బియ్యం బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బసప్ప మారుతి, దశరథ్, గారుశివరాజ్,బాబు శెట్టి, డీలర్ బసవరాజు మారుతి దేవదాస్, నారాయణఖేడ్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు శ్రీకాంత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండల కేంద్రంలో సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సురభి మెడికల్ కళాశాల మిట్టపల్లి వారి సౌజన్యంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తహసిల్దార్ ఎంఏజీ రహీం అన్నారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి,తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సురభి మెడికల్ కళాశాల మిట్టపల్లి వారికి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, సురభి హాస్పిటల్ పిఆర్వో పరుశరాములు, మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, నాయకులు బూరుగురాజు, తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చేర్యాల



వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్ల నాగుల శ్వేత అన్నారు మండల పరిధిలోని ఆకునూరు, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణతో కలిసి శ్వేత ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం నిర్ణయించిన ఏ గ్రేడ్‌కు రూ.2320, బి గ్రేడ్‌కు రూ. 2300 చెల్లిస్తుందని తెలిపారు. రైతులు మధ్య దళారులను నమ్మి తక్కువ ధరకు విక్రయించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మురవి, పార్టీ గ్రామ అధ్యక్షులు రాజు, ఏపీఎం ప్రకాష్,రైతులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికురాలు కుటుంబానికి బియ్యం పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని నర్మెట గ్రామపంచాయతీ కార్మికురాలు గంధమాల జ్యోతి కుటుంబానికి మండల గ్రామ పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో బుధవారం 50 కిలోల బియ్యాన్ని అందించారు. జ్యోతి భర్త ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు గంధమాల యాదగిరి అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల గ్రామ పంచాయతీ మండల అధ్యక్షులు దేవులపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షులు పిల్లి రవీందర్,కార్యదర్శి చిట్యాల కనకయ్య, జీడి కంటి కనకవ్వ అంకని పరుశురాములు, దేవులపల్లి బాల్ నర్సవ్వ, దేవులపల్లి రేణుక, గంధమాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

తండ్రి జ్ఞాపకార్ధంగా పాఠశాలకు ప్లేట్లు పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన చెప్యాల నర్సయ్య జ్ఞాపకార్థం గా ఆయన కుమారుడు అమరేష్ పాఠశాల విద్యార్థులందరికీ బుధవారం స్టీల్ ప్లేట్లు అందజేశారు. పాఠశాలకు ప్లేట్లు అందించిన అమరేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఏల లత కృష్ణ, పాఠశాల చైర్మన్ భార్గవి నాయకులు భాను, నర్సింలు, పర్ష రాములు, యాదగిరి, లక్ష్మణ్, గోపాల్, సుధాకర్, అభినయ్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచల సీతా రాముల కల్యాణానికి గోటి తలంబ్రాలు

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని చాంద్ ఖాన్ మక్త గ్రామానికి చెందిన భక్తులు గోటి తలంబ్రాలను భద్రాచలం రామాలయానికి అందజేశారు. రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో 250 కిలోల గోటి తలంబ్రాలు తయారు చేసి స్వామి వారికి అందజేయనున్నారు. తమకు ఈ అవకాశం కల్పించినందుకు రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామ రాజుకి కృతజ్ఞతలు తెలిపారు. పరిసర గ్రామాల్లో రాముల వారి కల్యాణానికి గోటి తలంబ్రాలు తయారు చేసి భద్రాచల దేవస్థానానికి అందజేయనున్నట్లు రామ రాజు తెలిపారు.

స్వయం ఉపాధి అందరికీ వరం

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

స్వయం ఉపాధి అందరికీ వరం లాంటిదని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో ముట్రాజ్ పల్లి రోడ్డులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఏర్పాటైన పెట్రోల్ బంకును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకు ఏర్పాటు వల్ల మల్లన్న సాగర్, గజ్వేల్ పట్టణంతో పాటు సమీప గ్రామాల యువతకు ఉపాధి అవకాశాలు దొరికే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. ప్రధానంగా గజ్వేల్ పట్టణంలో ప్రధాన రోడ్డుగా ఉన్న మద్రాస్ పల్లి రోడ్డులో పెట్రోల్ బంకు ఇప్పటివరకు లేదని ఇది ఏర్పాటు చేయడం వల్ల మల్లన్న సాగర్, పట్టణ వాసులకు అందుబాటులో ఉంటుందని ఆయన చెప్పారు. అంతేకాకుండా చదువుకున్న విద్యావంతులకు కొంత ఉద్యోగ అవకాశాలు కూడా ఇందులో కలుగుతాయని ఆయన చెప్పారు. నూతన పెట్రోల్ బంక్‌పై ప్రజలకు నమ్మకం కలిగేలా చూడాలని యజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బంకు యజమానులు గుంటుకు యాదగిరి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, మాజీ డైరెక్టర్ రమేష్, నాయకులు సంతోష్, జిడిఆర్ పాఠశాల యజమాన్య సభ్యులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో జై సంవిధాన్ పాదయాత్ర

నవతెలంగాణ-గజ్వేల్



జై బాపు జై భీమ్ జై సంవిధన్ నినాదంతో గ్రామాలలో పాదయాత్ర చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపువేరకు బుధ వారం గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తుం కుంట నర్సారెడ్డి ఆధ్వ ర్యంలో ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ నగారిగారి ప్రీతం పాల్గొని రాజ్యాంగ పరిరక్షణకై పాదయాత్ర గ్రామాలలో చేస్తున్నామన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని భారత జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించే విధంగా పాలన కొనసాగిస్తున్నారని కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రజలకు తీసుకోబోయే బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడాల్సిన అవశ్యకతను తెలిపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నియోజకవర్గ పరిధిలోని పార్టీ మండల అధ్యక్షులు మండల ఇన్చార్జిలు నాయకులు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

ప్రతి కేంద్రంలో సన్నపు వడ్లు కొనుగోలు

జిల్లాలో 419 సెంటర్ల ద్వారా వరి ధాన్యపు కొనుగోలు

ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు అధికారుల ఏర్పాటు

నవతెలంగాణ-సిద్దిపేట

ప్రతి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో సన్నపు వడ్లను కూడా కొనుగోలు చేయడానికి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో 419 కొనుగోలు సెంటర్ల ద్వారా వరి ధాన్యాన్ని సేకరించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల ప్రకారం కొనుగోలు కేంద్రాలను ఆయా ప్రాంతాలలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ యాసంగి సీజన్లో రైతుల నుంచి 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడానికి అధికారులు సిద్ధమయ్యారు. జిల్లాలో హుస్నాబాద్ ప్రాంతంలో పంట మొదటగా చేతికి వస్తుంది. అందుకు అనుగుణంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్‌తో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ఏర్పాట్లు....

జిల్లాలో ఈసారి 8,75,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఇందులో 7,50,000 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం, 1,25,000 మెట్రిక్ టన్నుల సన్నపు వడ్లు పండే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ప్రజలు తమ అవసరాలకు, విత్తనాలకు, ఇతర అవసరాలకు పోగా 5 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడానికి అధికారులు సిద్ధమయ్యారు. ఇందులో 30 వేల టన్నుల సన్నపు ధాన్యం, 4.70 లక్షల టన్నుల దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

419 కొనుగోలు కేంద్రాలు

జిల్లాలో 211 ఐకేపి కేంద్రాలు, 202 పిఎసిఎస్ కేంద్రాలు, ఆరు మెప్మా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు సివిల్ సప్లై శాఖ అధికారులు తెలిపారు. ఈ 419 కొనుగోలు కేంద్రాలలో కూడా సన్నపుధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. గత వానాకాలం సీజన్ లో 9,679 మెట్రిక్ టన్నుల సన్నపు వడ్లను రైతుల నుంచి కొనుగోలు చేశారు. ఈ సారి 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేశారు. ఒక కోటి 25 లక్షల గన్ని బ్యాగులు అవసరం కాగా, 25 లక్షల గన్ని బ్యాగులు ఉన్నాయని, 28 లక్షల గన్ని బ్యాగులకు ఇండెంట్ పెట్టినట్లు అధికారులు తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగిన కొద్దీ గన్ని బ్యాగులను తెప్పించనున్నట్లు తెలిపారు.



సమస్యలు లేకుండా కొనుగోలు చేస్తాం

ప్రవీణ్, సివిల్ సప్లై శాఖ డిఎం

యాసంగి దాన్యం కొనుగోలులో ఎలాంటి సమస్యలు లేకుండా ధాన్యాన్ని సేకరిస్తాము. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసాం. రైతులకు ఏ సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలి. గన్ని బ్యాగుల కొరత లేకుండా అందుబాటులో ఉంచాము. వ్యవసాయ శాఖ అధికారుల సమాచారంతో అవసరమున్న ప్రతి ప్రాంతంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం. ప్రతి కొనుగోలు కేంద్రంలో సన్నపు వడ్లను కొంటున్నాం.

సర్వాయి పాపన్న స్ఫూర్తితో ఉద్యమించాలి





నవతెలంగాణ-సిద్ధిపేట

తొలి తెలుగు బహుజన చక్రవర్తి, మొగలాయీ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన దక్షిణ భారత సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. బుధవారం పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీడిత వర్గ పోరాట యోధుడని గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగురవేసిన గెరిల్లా పోరాట యోధుడనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, గౌడ సంఘం నాయకులు, కౌన్సిలర్లు అన్నగోని వినోద్ గౌడ్, గాధగోని సత్యం గౌడ్, లాల్ బహుదూర్, వడ్లకొండ సాయి, నాయకం లక్ష్మన్, బాలకిషన్ గౌడ్, గుండు శ్రీనివాస్, మంద పవన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

సర్వాయి పాపన్న స్ఫూర్తితో సామాజిక న్యాయంకై నేటి యువత ఉద్యమించాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కోరారు. బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని పాత బస్ స్టాండ్ వద్ద ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన సర్వాయి పాపన్న సమాజం బాగుండాలని కోరుకున్నారని, అందుకు సిద్ధమై కల్లుగీసే కత్తిని పక్కన పెట్టి ఖడ్గం చేతపట్టాడని గుర్తు చేశారు. మొగలు సైన్యంపై తిరగబడి విజయం సాధించి మంచి పాలన అందించారన్నారు. అందుకే ఆయన స్ఫూర్తితో నేడు సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కోరారు. భారత రాజ్యాంగంలో చెప్పినట్టుగా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వంకై ఉద్యమించాలన్నారు. పాపన్న గూర్చి నేటి తరానికి చెప్పడం తో పాటు కష్ట జీవుల తరపున నిలబడి పోరాటం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ప్రభుత్వాలు కల్లు గీత కార్మికులను పట్టించుకోకపోవడంతో కల్లు గీత వృత్తి రోజు రోజుకు తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సర్వాయి పాపన్న, కంటమయ్య, రేణుక ఎల్లమ్మ స్ఫూర్తితో కల్లుగీత కార్మికులు ఉద్యమానికి సిద్ధమవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు అణగోని నర్సింలు, ఆకుల కనకయ్య, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్దులు గౌడ్, గీత కార్మిక సంఘం పట్టణ గౌరవాధ్యక్షులు అంబాల రాములు గౌడ్, చేర్యాల పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు గుడాల గణేష్, పచ్చిమడ్ల రాములు, నాయకులు గొట్టిపర్తి రాజు, పచ్చిమడ్ల సత్తయ్య, గుడాల రాజయ్య, అంబటి గోపాల్, గుడాల ఐలయ్య, పోతుగంటి యాదగిరి, బుడిగే సత్తయ్య, నేరెళ్ళ నరేష్, బుడిగె శ్రీనివాస్, బూడిద చందు, బూడిగే వెంకటేష్, రమేశ్, తాళ్ళపల్లి, పొతుగంటి రమేశ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నంగునూరు : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, నాయకులు ఆనగోని పర్శరాములు గౌడ్ లు గౌడ సంఘం నాయకులతో కలిసి సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నంగునూరు గౌడ సంఘం అధ్యక్షుడు జాగీరు ఎల్లా గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారత మాత ముద్దు బిడ్డగా, తెలుగు తొలి బహుజన చక్రవర్తిగా 21 కోటలు నిర్మించి, 30 ఏండ్లు పాలించి, ఏడున్నర నెలల పాటు గోల్కొండ ను ఏలిన పోరాట యోధుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల కోసం బహుజన సామ్రాజ్యాన్ని నిర్మించడం కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఒక సైన్యాన్ని తయారు చేసి దేశ ప్రజల కోసం ఈ రాష్ట్రంలో ఉండే ప్రజలందరికీ న్యాయం జరిగేంత వరకు పోరాటం చేసినటువంటి ఒక గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. గౌడ జాతి బహుజనులందరికీ న్యాయం జరగాలని బహుజనుల కోసం తన జీవితాన్ని అంకితం చేసి బహుజన చక్రవర్తిగా పేరుగాంచిన గొప్ప మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ ప్రపంచంలో అత్యంత కీర్తి ప్రతిష్టలు కలిగిన బహుజన నాయకత్వం వహించినటువంటి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ఎల్లప్పుడూ మరువకుండా వారి ఆశయ సాధనలో నడుస్తూ పాపన్న గౌడ్ ఆశయాలను నెరవేరుస్తూ ఆయన అడుగు జాడల్లో నడవడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యంతో పేదోళ్ల ఇండ్లల్లో పండుగ సంబురం



నవతెలంగాణ-నంగునూరు

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణితో పేదోళ్ల ఇండ్లల్లో పండుగ సంబురం ఉంటుందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో ఉచిత సన్నబియ్యం పంపిణి పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది, రంజాన్ శుభ సందర్భంగా రాష్ట్రంలోని రేషన్ షాపులలో సన్నబియ్యం అందించే ప్రక్రియను ప్రారంభించిందన్నారు. సన్నబియ్యం పంపిణీతో నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని తెలియజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నా కాంగ్రెస్ మేనిఫెస్టో అభయ హస్తంలో ఇచ్చిన ఒక్కో హామీని నెరవేరుస్తోందన్నారు. అందులో భాగంగా ఇప్పుడు పేదలందరూ తృప్తిగా భోజనం చేసేలా దేశంలోనే తొలిసారిగా రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిందన్నారు. ప్రతి లబ్దిదారుడికి ఉచితంగా 6 కిలోల బియ్యంతో పాటు సరసమైన ధరలకు ఉప్పు, పప్పు, చింతపండు వంటి ఇతర నిత్యావసర సరుకులు కూడా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎనగందుల నితిన్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు ఎనగందుల యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగె శ్రీనివాస్ గౌడ్, సోసైటి డైరెక్టర్ బొల్లు శ్రీశైలం యాదవ్, మోటం యాదగిరి, ఎనగందుల లింగం,మహేష్, నరేశ్, శివాజి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-సిద్ధిపేట

దేశంలో పేదల కోసం ఆలోచించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, సీఎం రేవంత్ రెడ్డి పాలనలో పేదలకు అన్ని రకాల సౌకర్యాలు అందుతున్నాయని ఓబీసీ సెల్ జిల్లా నాయకులు, 18వ వార్డు ఇంచార్జ్ సీతాబాలు అన్నారు. బుధవారం వార్డులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం పేద ప్రజలకు సన్న బియ్యాన్ని అందిస్తున్నారన్నారు. 6 గ్యారంటీలను కూడా అందించారాని, గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకం అందిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుబ్బాక

సబ్బండ వర్గాల సంక్షేమ ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, తమది పేదల ప్రభుత్వమని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. బుధవారం అక్బరుపేట భూంపల్లి మండలం తాళ్లపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్, కూడవెల్లి డైరెక్టర్ వేల్పుల యాదగిరి ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు బాల మల్లు, బాబు, బాలాగౌడ్, దుబ్బాగౌడ్, మహేష్ గౌడ్, నరసింహులు పలువురున్నారు.

ముగిసిన పదో తరగతి పరీక్షలు



నవతెలంగాణ-నంగునూరు, రాయపోల్, దుబ్బాక

పదో తరగతి పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయి. నంగునూర్ మండల పరిధిలోని రాజగోపా ల్‌పేట, నంగునూరు రెండు పరీక్షా కేంద్రాల్లో బుధవారం మొత్తం 367 మంది పరీక్షలు రాశారు. చివరి పరీక్ష సోష ల్‌కు నంగునూరు పరీక్ష కేంద్రంలో ఒక్క విద్యార్థిని అనారోగ్యంతో హాజరు కాలేదు. ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా ముయడంతో అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా నేడు నంగునూరు పరీక్ష కేంద్రంలో ఓకేషనల్ పరీక్ష జరగనుంది.

రాయపోల్ మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపే ట్‌లో 204 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల రాయపోల్‌లో 207 మంది విద్యార్థులు 2 కేంద్రాల్లో కలిపి 411 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు ముగిసాయని ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి అన్నారు.

దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, బాలికల ఉన్నత పాఠశాల, మున్సిపల్ పరిధిలోని లచ్చపేట వార్డులో మోడల్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 4 పరీక్ష కేంద్రాల్లో 858 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. కాగా ఒకరు గైర్హాజరైనట్లు ఎంఈఓ జోగు ప్రభుదాస్ తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు సహకరించిన మండల స్థాయి అధికారులకు, పోలీసు, రెవెన్యూ, వైద్య, మున్సిపల్, ఆర్టీసీ సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను విజయవంతం చేయాలి

మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి



నవతెలంగాణ-తొగుట

జై బాపు జై భీమ్ జై సంవిధాను అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి పిలుపునిచ్చారు. గురువారం ఉదయం 8 గంటలకు తొగుట మండల కేంద్రం నుంచి కానుగల్ గ్రామం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజక వర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఫిషర్ మెన్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్ని అనుబంధ సంఘాల నాయకులు, ఇందిరమ్మ కమిటీల సభ్యులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డికి సత్కారం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా తిరిగి తొమ్మిదో సారి ఘనవిజయం సాధించిన ఏ. విష్ణువర్ధన్ రెడ్డికి ఆయన కార్యాలయంలో శాలువాతో సత్కరించి రాజ్యాంగ పుస్తకం ఇచ్చి ఘనంగా సత్కరించారు. విష్ణువర్ధన్ రెడ్డిని సత్కరించిన వారిలో తెలంగాణ అంబేద్కర్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండపురం జగన్, జిల్లా కార్యదర్శిలు జెల్ల సురేష్ , మన్నె యాదగిరి, ఎస్సీ ఎస్టీ , అడ్వకేట్ ల జిల్లా సంఘం కార్యదర్శి రత్నాకర్, బాలయ్య ఎంటీసీ జిల్లా అధ్యక్షుడు హనుమంతు, అరుణ్, రాజులు ఉన్నారు.



హెచ్‌సీయూ విద్యార్థులపై లాఠీచార్జి అమానుషం

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్ : తమ చుట్టూ ఉన్న ప్రకృతిని, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ పోరాటం నిర్వహిస్తున్న హెచ్‌సీయూ విద్యార్థులపై లాఠీచార్జి చేయడం అమానుషమని, ప్రజాస్వామ్యాన్ని పరిహ సించే విధంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తున్నదని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బుధ వారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇందిరాగాంధీ హయాంలో 1969 తెలంగాణ పోరాట ఫలితంగా ఏర్పాటైన హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కొని ప్రభుత్వం అమ్మాలనుకోవడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ప్రతి పనికి ఇందిరమ్మను గుర్తుచేసే కాంగ్రెస్ నాయ కులు ఇప్పుడు ఎందుకు ఇందిరమ్మ చొరవతో ఏర్పాటైన హెచ్‌సియూ భూములను లాక్కోవాలని చూస్తున్నారో చెప్పాల న్నారు. అత్యంత సహజసిద్ధంగా ఏర్పాటైన అడవిని అందులో తలదాచుకున్న వన్యప్రాణులని లెక్కచేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పగలు రాత్రి తేడా లేకుండా బుల్‌దోజర్లను దింపి వాటిని చెల్లాచెదురు చేయడం తెలంగాణ ప్రజలందరి హృదయాలను కలిచి వేస్తుందన్నారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాలో బుల్డోజర్ రాజ్యాన్ని నడిపిస్తుందన్నారు.